నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 2-12-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 ▪ Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:93 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

జిజ్ఞాసను పెంచ-నన
ల్పజ్ఞుడు పాల్వంచ లోన ప్రారంభించెన్
ప్రజ్ఞాలుని పేరున భూ
విజ్ఞానము నిడెడి విశ్వ విద్యాలయమున్ !!

(డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరుతో భూవిజ్ఞాన విశ్వవిద్యాలయాన్ని పాల్వంచలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు.)

-రాధశ్రీ
సెల్:9494481210

బుర్రకథ

గోడకు వేలాడుతున్న
గొప్ప తుపాకంటా తాను
పేలకుంటే తుప్పుపట్టి
పోవు అది పూర్తిగాను.
ఎప్పుడు ఉరకాలో కారు
ఎరుగునంటా తమ బాసు
సమయానికి కదలకుంటే
సచ్చిపోవు దాని జోషు

-వేల్పుల నారాయణ
9440433475

సరికొత్త శక్తిని అందించనున్న శీతకాల సమావేశాలు: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 1:శీతకాల సమావేశాలు-2025 ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు పార్లమెంటు ప్రాంగణంలో ప్రసార మాధ్యమాలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశాలు కేవలం ఒక ఆనవాయితీ కాదు.. ఇవి శరవేగంగా ప్రగతి చెందే దిశగా సాగుతున్న దేశ ప్రయాణానికి ఒక కొత్త శక్తిని అందించే ముఖ్య సాధనమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. "ఈ సమావేశాలు దేశ ప్రగతికి జోరును జోడించడానికి ప్రస్తుతం సాగుతున్న ప్రయత్నాలకు ఒక కొత్త శక్తిని అందిస్తాయని నేను గట్టిగా నమ్ముతున్నాన"ని శ్రీ మోదీ అన్నారు.

భారత్ నిరంతరంగా తన ప్రజాస్వామిక సంప్రదాయాల చైతన్యాన్ని, ఉత్సాహాన్ని చాటిచెప్పిందని ప్రధానమంత్రి తెలిపారు. ఇటీవలి బీహార్ ఎన్నికలను ఆయన ఒక ఉదాహరణగా చెబుతూ... ఆ ఎన్నికల్లో ఇదివరకు ఎప్పుడూ లేని స్థాయిలో ఓటర్లు ఎన్నికల్లో పాల్గొన్నారని ప్రశంసించారు. ఇది దేశ ప్రజాస్వామ్య శక్తికి ఒక ప్రబల ప్రమాణంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. మహిళా ఓటర్ల భాగస్వామ్యాన్ని కూడా ఆయన ప్రస్తావిస్తూ, ఇది ఒక ప్రశంసనీయ, ఉత్సాహపూర్వకమైన సరళి అని తెలిపారు. ఇది ప్రజాస్వామ్య ప్రక్రియలో ఒక కొత్త ఆశనీ, కొత్త విశ్వాసాన్నీ తీసుకువచ్చిందని అన్నారు. భారత్‌లో ప్రజాస్వామిక వ్యవస్థలు మరింతగా బలపడుతున్న కొద్దీ ఇది దేశ ఆర్థిక సామర్థ్యాల్ని ఏ విధంగా పరిపుష్టం చేస్తున్నదీ ప్రపంచం నిశితంగా పరిశీలిస్తోందని ఆయన అన్నారు. "ప్రజాస్వామ్యం సరి అయిన ఫలితాలను అందించగలుగుతుందని భారత్ రుజువు చేసింద"ని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. "భారత్‌లో ఆర్థిక స్థితిగతులు కొత్త శిఖరాల్ని ఎంత వేగంగా చేరుకుంటున్నాయో గమనిస్తే, ఇది ఒక కొత్త విశ్వాసాన్ని మేలుకొలపడంతో పాటుగా వికసిత్ భారత్ గమ్యస్థానం వైపు సాగిపోతున్న మనందరికీ ఒక కొత్త బలాన్ని కూడా ఇస్తోంది" అని శ్రీ మోదీ వర్ణించారు.

జాతీయ హితం, ఫలప్రద చర్చ, విధానాలకు ఆధారం కాగలిగిన ఫలితాలపై సభ సమావేశాల్లో దృష్టిని కేంద్రీకరించాల్సిందిగా అన్ని రాజకీయ పక్షాలకూ ప్రధానమంత్రి విజ్ఞప్తి చేశారు. దేశం కోసం ఏమేమి ఊహించగలదు... ఏయే పనులను పూర్తి చేయడానికి ఇప్పటికే నిబద్ధురాలయిందీ అనే విషయాలపై పార్లమెంటు సదా దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాలు వాటి బాధ్యతను నిర్వర్తించాలని ప్రధానమంత్రి పిలుపునిస్తూ, అర్థవంతమైన ముఖ్యాంశాల్ని ప్రస్తావించాల్సిందిగా కోరారు. ఎన్నికల్లో ఎదురైన ఓటమి తాలూకు ప్రభావం సభా కార్యకలాపాలపై పడనివ్వకూడదని రాజకీయ పక్షాలకు హిత బోధ చేశారు. ఎన్నికల్లో విజయం వరించినందువల్ల కలిగే అహంకారాన్ని సహితం సభ సమావేశాల్లో కనిపించనివ్వరాదని శ్రీ మోదీ అన్నారు. "శీతకాల సమావేశాల్లో సమతుల్యం, బాధ్యతలతో పాటు ప్రజా ప్రతినిధుల నుంచి కోరుకునే హుందాతనం కూడా ఉట్టిపడాల"ని శ్రీ మోదీ చెప్పారు.

విషయాలను సమగ్రంగా పరిశీలించి చర్చించడానికి ప్రాధాన్యాన్ని ఇవ్వాలని ప్రధానమంత్రి చెప్పారు. జరుగుతున్న మంచి పనిని గమనించి, అలాంటి పనులకు మరింత మెరుగులు దిద్దాల్సిందిగాను, అవసరమైన చోట్ల కచ్చితమైన ఆలోచనలను అందించాల్సిందిగా సభ్యులను కోరారు. దీని వల్ల పౌరులకు అన్ని విషయాలూ తెలుస్తాయని ఆయన అన్నారు. 'ఇది కష్టపడాల్సిన పని... అయితే దేశం కోసం ఇది అవసరమ"ని ఆయన తెలిపారు.

మొదటిసారి ఎంపీలు, యువ ఎంపీల పట్ల ప్రధానమంత్రి ఆందోళనను వ్యక్తం చేస్తూ, వారి వారి నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహించడానికి గాని లేదా దేశాభివృద్ధి చర్చల్లో పాలుపంచుకోవడానికి గాని తగిన అవకాశం లభించడం లేదని వివిధ రాజకీయ పక్షాలు అభిప్రాయపడుతున్నాయన్నారు. ఈ ఎంపీలకు మాట్లాడే అవకాశం లభించేటట్లు చూడాలని అన్ని రాజకీయ పక్షాలకూ ఆయన విజ్ఞప్తి చేశారు. "నవ తరం లోతైన ఆలోచనల నుంచీ, నవ తరం శక్తియుక్తుల నుంచీ ఈ సభ, ఈ దేశం లాభపడాల"ని ఆయన తెలిపారు.

పార్లమెంటు విధానాలను రూపొందించే, వాటిని అమలు చేసే స్థలం.. అంతే తప్ప, నాటకమాడే లేదా నినాదాలు చేసే ప్రదేశం కాదని కూడా ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. "నాటకాలు ఆడటానికో లేదా నినాదాలు ఇవ్వడానికి కొన్ని ప్రాంతాలున్నాయి. పార్లమెంట్లో మన దృష్టంతా విధానాలపైనే ఉండి తీరాలి. ఉద్దేశాలు కూడా సుష్పష్టంగా ఉండాల"ని ఆయన అన్నారు.

ఈ సమావేశాలకు ఉన్న ప్రత్యేక ప్రాధాన్యాన్ని ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఎగువ సభ కొత్త గౌరవ సభాధ్యక్షుని మార్గదర్శకత్వంలో ఆరంభం కానుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. చైర్మన్‌కు తన అభినందనల్ని తెలియజేస్తూ, చైర్మన్ నాయకత్వం ఉభయ సభల పనితీరును మరింత బలపరచగలదన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

జీఎస్టీ సంస్కరణలు పౌరుల్లో నమ్మకం తాలూకు బలమైన వాతావరణాన్ని ఏర్పరిచాయని ప్రధానమంత్రి చెబుతూ, వాటిని నవ తరం సంస్కరణలుగా వర్ణించారు. ఈ దిశగా అనేక ముఖ్య కార్యక్రమాలను శీతకాల సమావేశాలు ప్రవేశపెట్టనున్నాయని ఆయన అన్నారు.

పార్లమెంటులో ఇటీవలి ధోరణులపై శ్రీ మోదీ ఆందోళనను వ్యక్తం చేశారు. మన పార్లమెంటును అయితే ఎన్నికలకు న్నాహక క్షేత్రంగానో లేదా ఎన్నికల్లో ఓటమి తరువాత ఆశాభంగాన్ని వ్యక్తం చేయడానికో ఉపయోగించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఈ పద్ధతుల్ని దేశం ఆమోదించలేదు. వారు తమ విధానాన్నీ, వ్యూహాన్నీ మార్చుకోవాల్సిన తరుణం ఇది. మెరుగ్గా ఎలా పనిచేయవచ్చో అనే విషయంలో వారికి మెలకువలు చెప్పడానికయినా సరే నేను సిద్ధంగా ఉన్నాన"ని కూడా శ్రీ మోదీ అన్నారు.

"ఈ బాధ్యతలను మనసులో ఉంచుకుని మనమంతా ముందడుగు వేస్తామని ఆశిస్తున్నాను. అంతేకాకుండా దేశం ప్రగతిపథంలో పయనిస్తోందని దేశ ప్రజలకు చెప్పదలచుకున్నాను" అని శ్రీ మోదీ అన్నారు. దేశం ప్రగతి దిశగా దూసుకుపోవాలన్న దేశ దృఢసంకల్పాన్ని ఆయన మరో సారి స్పష్టం చేస్తూ, "దేశం కొత్త శిఖరాల వైపునకు సాగుతోంది.. మరి ఈ ప్రయాణానికి కొత్త శక్తిని అందించడంలో ఈ సభ ఒక కీలక పాత్రను పోషిస్తుంద"న్నారు.

సైబర్ నేరస్థుల బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయడం కోసం కృత్రిమమేధను ఎందుకు వాడట్లేదు

- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూ డిల్లీ డిసెంబర్ 1 (ఎక్స్ ఒప్రెస్స్ న్యూస్);సైబర్ నేరస్థుల బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయడం కోసం కృత్రిమమేధ ను ఎందుకు వాడట్లేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని సోమవారం సుప్రీంకోర్టు ప్రశ్నించింది. డిజిటల్ అరెస్టు కేసుల విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుల్లో పాన్ ఇండియా స్థాయిలో ఒకేతరహాలో దర్యాప్తు ఉండాలని సూచించింది. ఈ కేసులలో సీబీఐ విచారణకు సమ్మతి తెలియజేయాలని పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు సుప్రీంకోర్టు సూచనలు చేసింది. కాగా, గత కొంతకాలంగా దేశంలో డిజిటల్ అరెస్టులు కలకలం సృష్టిస్తున్నాయి. తాము ప్రభుత్వ అధికారులమంటూ నేరగాళ్లు ఆడియో, వీడియో కాల్స్ చేసి, బాధితులను భయపెట్టి, డిజిటల్ అరెస్టు చేస్తున్నారు.బెదిరించి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. డిజిటల్ అరెస్టు కారణంగా తాను రూ.కోటి కోల్పోయానని హర్యానాకు చెందిన ఓ వృద్ధ మహిళ వేసిన కేసుపై గత కొన్నిరోజులుగా సుప్రీం కోర్టులో విచారణ జరుగుతున్నది.

మేడారం ఆలయ అభివృద్ధి పనులపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్, డిసెంబర్ 1: మేడారం ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆలయ పనులపై జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ(సోమవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ పనులపైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు అధికారులు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి.

గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఆలయ పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని సూచించారు. మేడారం ఆలయ నిర్మాణంలో చిన్న విమర్శలకు కూడా తావు ఇవ్వొద్దని ఆదేశించారు. గద్దెల సమీపంలో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గద్దెల దగ్గర నాలుగు వైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు.

గద్దెలకు గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. గుడి చుట్టూరా పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

డిజిటల్ అరెస్టు స్కామ్ కేసుల్లోదర్యాప్తు చేపట్టాలి: సీబీఐని ఆదేశించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సుప్రీంకోర్టు ఇవాళ సంచలన ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ అరెస్టు స్కామ్ కేసుల్లో .. దర్యాప్తు చేపట్టాలని సీబీఐని ఆదేశించింది. అవి నీతి కోణంలోనూ స్వేచ్ఛగా దర్యాప్తు చేపట్టవచ్చు అని కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. సైబర్ నేరగాళ్లకు చెందిన మ్యూల్ అకౌంట్ల అంశంలో బ్యాంకుల పాత్రను కూడా ప్రశ్నించేందుకు సీబీఐకి కోర్టు అధికారాలు జారీ చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చి ఈ కేసులో స్పందించారు .ఇప్పటి వరకు జరిగింది చాలు అని, డిజిటల్ అరెస్టు స్కామ్‌లను తక్షణమే సీబీఐ దర్యాప్తు చేయాలని ధర్మాసనం కోరింది. ఇప్పటి వరకు బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు 3 వేల కోట్ల అక్రమాలకు పాల్పడినట్ల సుప్రీంకోర్టుకు కేంద్రం వెల్లడించిన విషయం తెలిసిందే. డిజిటల్ అరెస్టులపై దాఖలైన సుమోటో కేసులో ధర్మాసనం ఆదేశాలు జార చేసింది. నకిలీ అకౌంట్లను గుర్తించేందుకు ఏఐ మెషీన్ టూల్స్ పట్ల అవగాహన కల్పించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సుప్రీం కోరింది.అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన సైబర్ క్రైం యూనిట్లు సమర్థవంతంగా పనిచేయాలని, ఎటువంటి అవరోధాలు ఎదురైనా కోర్టుకు తెలియజేయాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఈ-మెయిల్ ద్వారా సమాచారాన్ని చేరవేయవచ్చు అని కోర్టు చెప్పింది. విదేశాల్లో ఉన్న నేరస్థులను పట్టుకునేందుకు ఇంటర్‌పోల్ సహాయం తీసుకోవాలని కూడా కోర్టు సూచించింది.

ప్రతి మండలానికి టీఎస్ లా న్యూస్ లీగల్‌అడ్వైజర్లు గా న్యాయవాదుల నియామకం-

-న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.

సంగారెడ్డి డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్); సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల సమక్షంలో అందరి న్యాయవాదులను న్యాయవస్థను దృష్టిలో ఉంచుకొని మాట్లాడుతూ అందరి న్యాయవాదుల పరిజ్ఞానాన్ని సేవలను ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం న్యాయవాదులను ప్రతి మండలానికి లీగల్ అడ్వైజర్లుగా నియమించడం జరుగుతుందని న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.టీఎస్ లా న్యూస్ లీగల్ అడ్వైజర్లు, టీఎస్ లా న్యూస్ రిపోర్టర్లకు దిక్సూచిగా ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం బాధ్యతాయుతంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తారని తెలిపారు..ఈ సమావేశంలో హైకోర్టు అడ్వకేట్ కోమల సంతోష్ కుమార్ , అడ్వకేట్ సయ్యద్ నజీమ్ , సంగారెడ్డి జిల్లా కోర్ట్ అడ్వకేట్ పరంపర రావు , జూనియర్ అడ్వకేట్ శ్రీరాములు, టీఎస్ లా న్యూస్ మెదక్ జిల్లా చీఫ్ అడ్వైజర్ బీఎస్పీ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు నగులూరి స్వామి దాస్ , మెదక్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కాంటెస్టెడ్ ఎంపీ జీ సాయ గౌడ్ , రిపోర్టర్ సందీప్ గౌడ్ మరియు అడ్వకేట్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయాలను గుడ్డిగా వ్యతిరేకించడమే బీజేపీ పనిగా పెట్టుకుంది

-మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రభుత్వ నిర్ణయాలను గుడ్డిగా వ్యతిరేకించడమే బీజేపీ పనిగా పెట్టుకుందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు.2022లో బిఆర్ఎస్ ప్రభుత్వం లీజ్ లాండ్ ను ఫ్రీ హోల్డ్ చేస్తే బీజేపీ ఎందుకు మాట్లాడడం లేదు.బీజేపీ, బిఆర్ఎన్ కలసి ఆడుతున్న నాటకం ఇది.ఢిల్లీ లో కాలుష్యం పెరిగి పాఠశాలల కు సెలవులు ఇస్తున్న పరిస్థితి వచ్చింది.ఢిల్లీ పరిస్థితి హైదరాబాద్ కు రావొద్దనే మా ప్రయత్నం.ఢిల్లీ కాలుష్య పరిస్థితి హైదరాబాద్ లో రావాలని బీజేపీ, బిఆర్ఎన్ కోరుకుంటున్నాయని విమర్శించారు..హిల్ట్ పాలసీ జీవో సొంత భూముల పై కన్జర్వేషన్ ఫీజు విధించాం.ప్రభుత్వ భూములను దారాదత్తం చేసిందే బిఆర్ఎస్..యెదేచ్చగా టైటిల్ మార్చారు.నిరూపయోగంగా ఉన్న పరిశ్రమల భూములను ఉపయోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం..సిరీస్ అనే ఫార్మా కంపెనీ కి సంబంధించిన వంద ఎకరాల ల్యాండ్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం కన్జర్వేషన్ చేసింది... అప్పుడు బిఆర్ఎన్ కు నిబంధనలు గుర్తుకురాలేదా.బిఆర్ఎస్ తెచ్చిన గ్రిడ్ పాలసీ లో 30% శాఖీ పెడితే పరిశ్రమలు ముందుకు రాలేదు.. అందుకే మేము ఒక అడుగు ముందుకు వేసి ప్రయత్నం చేస్తున్నాం.బిఆర్ఎస్ అలసత్వం వల్లే హైదరాబాద్ పరిసరాల్లో కాలుష్యకారక పరిశ్రమలు పెరిగాయి.లీజ్ ల్యాండ్ లను ఫ్రీ హోల్డ్ చేసేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం జీవో తెచ్చింది.ప్రభుత్వ భూముల విషయంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు...ఇండస్ట్రీల వద్ద ఉన్న భూముల గురించే ఎ ా ల స ీ రూపొందించామన్నారు..మా ప్రభుత్వం తెచ్చిన పాలసీ పై నాచారం ఇండస్ట్రీయల్ అసోసియేషన్ మద్దతు తెలిపింది.మూసీ ప్రక్షాళన చేస్తామంటే అడ్డుకుంటరు ,కాలుష్యకారక పరిశ్రమ లు తరలిస్తామంటే అడ్డుకుంటరు. పాలసీ అమలుకు ఆపరేషన్ గైడ్ లైన్స్ విడుదల అయ్యాక అభ్యంతరాలు ఉంటె చెప్పండి.పాలసీ విధానం లేకుండా వందల ఎకరాల ఇండస్ట్రీ భూములను బిఆర్ఎస్ ప్రభుత్వం కన్వర్షన్ చేసింది.బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇండస్ట్రీ భూముల కన్వర్షన్ పై విచారణ జరుపుతాం.పాలసీ లేకుండా కన్వర్షన్ చేసారు.. ఇది కొందరికి లాభం జరిగింది.కేటీఆర్ రాహుల్ గాంధీ కే కాదు ఎవరికైనా లేఖ రాయవచ్చు.నాలుక ఉందని అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకోం.దమ్ముంటే ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు రుజువు లు చూపించాలి.కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే ఎకరం భూమి ఇండస్ట్రీలకు ప్రభుత్వం ఇస్తుంది.ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్నాయి, పట్టణాల్లో కాదు.ఎన్నికల కోడ్ లేని దగ్గర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే తప్పేంటి.హరీష్ రావు రూల్స్ తెలిసే విమర్శలు చేస్తున్నారు.

దిత్వా తుఫాన్ ఎఫెక్ట్.. ఏపీలో భారీ వర్షాలు

విశాఖపట్నం, డిసెంబరు1 దిత్వా తుఫాన్ బలహీనపడి.. ప్రస్తుతం తీవ్ర వాయుగుండంగా కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ అధికారులు తెలిపారు. తుఫాను మరింతగా బలహీనపడి వాయుగుండంగా మారుతోందని వెల్లడించారు. ఇది ప్రస్తుతం నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతాలను ఆనుకుని కొనసాగుతోందని వివరించారు.

ఈ వాయుగుండం చైన్నై తీరానికి దగ్గరగా.. ఉత్తర దిశగా పయనిస్తోందని తెలిపారు. తుఫాను గంటకు ఐదు కిలోమీటర్ల వేగంతో కదులుతోందని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రభావంతో రేపు (మంగళవారం) ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని సూచించారు. దిత్వా తుఫాను ప్రభావం దృష్ట్యా ప్రజలు సరైన జాగ్రత్తలు పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ అధికారులు దిశానిర్దేశం చేశారు.

విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉంది: మంత్రి గొట్టిపాటి రవికుమార్

దిత్వా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సముద్ర తీర ప్రాంత జిల్లాల్లో విద్యుత్ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నారని వివరించారు. ఎలాంటి ఇబ్బంది వచ్చిన ఆదుకునేందుకు విద్యుత్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇవాళ(సోమవారం)ప్రకాశం జిల్లాలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు.

డిసెంబర్ 3న జరిగే శ్రీకాంత చారి ఉద్యమ స్ఫూర్తి పాదయాత్ర

-తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ చైర్మన్ డా చీమ శ్రీనివాస్

హైదరాబాద్ డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);డిసెంబర్ 3న శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అలకాపురి అష్టలక్ష్మి కమాన్ నుండి శ్రీకాంతా చారి విగ్రహం వరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఆధ్వర్యం లో శ్రీకాంత చారి ఉద్యమ స్ఫూర్తి పాదయాత్ర ను నిర్వహిస్తున్నాం. ఈ యాత్రలో ప్రతి ఉద్యమ కారుడు కారుని పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ చైర్మన్ డా చీమ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు 2 సంవత్సరాలు గడుస్తున్న నేటి వరకు అమలు ప్రారంభం కాలేదు. కెసిఆర్ తెలంగాణ ఉద్యమ కారుల ను నిర్లక్ష్యం చేసినట్లే నేడు రేవంత్ రెడ్డి కూడా నిర్లక్ష్యం చేస్తున్నారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి గారు ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.ఉద్యమ కారుల ను నిర్లక్ష్యం చేస్తే ఎఇతీ గారికి పట్టిన గతే రేవంత్ రెడ్డి గారికి పడుతు ంది అని హెచ్చరిస్తున్నాము . ఉద్యమ కారుల త్యాగాలు తో వచ్చిన తెలంగాణ లో ఉద్యమ కారులను అన్ని రాజకీయ పార్టీలు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఉద్యమ కారులందరు ఐక్యం కావలసిన సమయం వచ్చింది. డిసెంబర్ 9 లోపు ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు.1.వెంటనే ఒక కమిటీ ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమ కారుల ను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలి.

మరో కేసులో దోషిగా షేక్ హసీనా.. ఐదేళ్ల జైలుశిక్ష

న్యూఢిల్లీ, డిసెంబర్ 1: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టు భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఈ సంచలన తీర్పును వెలువరించింది.

ఇదే కేసులో హసీనా సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, ఆమె మేనకోడలు, బ్రిటిష్ ఎంపీ తులిప్ సిద్ధిఖీకి రెండేళ్ల జైలుశిక్షను కోర్టు ఖరారు చేసింది. ఢాకా స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఎండీ రబియుల్ ఆలం ఈ తీర్పును ప్రకటించారు. విచారణ సందర్భంగా నిందితులు ముగ్గురూ కోర్టుకు హాజరుకాలేదు. కేసులో మరో 14 మంది నిందితులకు కూడా తలా ఐదేళ్ల జైలు శిక్షపడింది.

దోషులైన 17 మందికి లక్ష బంగ్లాదేశ్ టాకాల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే అదనంగా మరో ఆరు నెలలు జైలుశిక్ష అనుభవించాలని ఆదేశించారు. బంగ్లాదేశ్ అవినీతి నిరోధక కమిషన్ ఈ భూ కేటాయింపుల వ్యవహారంపై మొత్తం ఆరు కేసులు దాఖలు చేసింది. కాగా, ఇదే తరహా అవినీతి ఆరోపణలపై గత నవంబర్ 27న కూడా మరో కోర్టు హసీనాకు 21 ఏళ్ల జైలు శిక్ష విధించింది.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దూదిమెట్ల సత్తయ్య బీఆర్ఎస్‌లో చేరిక

నల్లగొండ, డిసెంబర్ 01 : నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచ్ దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. సోమవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు చిరుమర్తి లింగయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా దూదిమెట్ల సత్తయ్య అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ అభినందనలు తెలియజేశారు. నార్కట్‌పల్లి మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేసి సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

డిజిటల్ వెలుగులు ఒక వైపు - ఆధునిక బానిసత్వం మరో వైపు

(02 డిసెంబర్ "అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినోత్సవం" సందర్భంగా)

బానిసత్వ దురాచారం అనాదిగా మానవాళిని పట్టి పీడిస్తున్నది. డిజిటల్ వెలుగుల నీడన బలవంతపు వెట్టిచాకిరి చీకట్లు కమ్ముకున్నాయి. బానిసత్వం అమానవీయం, మానవ హక్కుల హననం. బానిసత్వం ప్రపంచ దేశాలన్నింటిలో విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50 మిలియన్ల అణగారిన వర్గాల ప్రజలు బలవంతంగా ఆధునిక బానిసత్వ సంకెళ్లలో బంధించబడి జీవితాలను కటిక చీకట్లలో గడుపుతున్నారు. వీరిలో 28 మిలియన్లు బలవంతపు శ్రమ, 22 మిలియన్లు బలవంతపు వివాహాల వలయంలో చిక్కుకొని బతుకులు దుర్భరంగా గడుపుతున్నారు. ఒక వ్యక్తి కడు పేదరికాన్ని బలహీనతను ఆసరాగా చేసుకొని అక్రమంగా బలవంతంగా శ్రమకు నియమించుకోవడం, లైంగిక హింసకు గురి చేయడం, బాల్య వివాహాలు చేసుకోవడం, బాల కార్మికులు, యుద్ధ సంక్షోభాల్లో పిల్లల చేతుల్లో ఆయుధాలు పెట్టడం, వెట్టిచాకిరిని ప్రోత్సహించడం, పరిశ్రమల్లో చిట్టి చేతులను బంధించడం లాంటి దురాచారాలను బానిసత్వ రూపాలుగా చెప్పుకుంటున్నాం.

అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం-2025:

ఇలాంటి అమానవీయ ఆధునిక బానిసత్వ దురాచారాన్ని రూపుమాపడానికి ఐరాస చొరవ తీసుకొని ప్రతి ఏట 02 డిసెంబర్ రోజు "అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం (ఇంటర్నేషనల్ డే ఫర్ అబాలిషన్ ఆఫ్ స్లేవరీ)" పాటించడం 2016 నుంచి కొనసాగుతున్నది. అభివృద్ధి చెందిన దేశంల్లో సహితం బానిసత్వం, బలవంతపు వివాహాలు జరగడం విచారకరం. అంతర్జాత కార్మిక సంస్థ 2021 వివరాల ప్రకారం ప్రపంచ దేశాల్లో 28 మిలియన్ల ప్రజలు బానిసత్వ చీకట్లలో మునిగి పోయారని, వీరిలో అధికంగా ఏసియా పసిఫిక్ దేశాలు, యూరోప్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా, అమెరికా, అరబ్ దేశాల్లో బానిసత్వం విస్తరించుట గమనించారు. పరిశ్రమలు, వ్యవసాయం, గృహ పనులు, సేవా సంస్థల్లో బానిసత్వ కోరలు అధికంగా వ్యాపించి ఉన్నాయి.

భారతంతో బానిసత్వం :

దక్షిణాషియా, ముఖ్యంగా భారత్, పాకిస్తాన్, నేపాల్‌లో పేదరికం అధికంగా ఉండడంతో బానిసత్వ దురాచారం వేళ్లూనుకొని ఉన్నది. భారత్‌లో 3 కోట్ల బానిసలు బతుకులు భారంగా ఈడ్చుతున్నారు. భారతంలో బానిసత్వ దురాచారం అనేక రూపాల్లో ఉన్నాయి. ప్రాచీన కాలంలో బానిసల నుదుటిపై కాల్చిన కడ్డీలతో శాశ్వత గుర్తులు కూడా వేసే విష సంస్కృతి అమలు అయ్యింది. వినని వారిని కొరడాలతో కొట్టడం, చీకటి గదుల్లో బంధించి ఆహారం ఇవ్వకపోవడం కూడా జరిగేది. రుణ బంధన వ్యవస్థ, వెట్టి చాకిరి, శ్రమ దోపిడీ, బలవంతపు పెళ్లిళ్లు ఆధునిక బానిసత్వ రూపాలుగా కొనసాగుతున్నాయి. బానిసత్వ దురాచారానికి పేదరికం, కులం, సామాజిక అసమానతలతో విడదీయరాని సంబంధం ఉంటుంది. ఇటుక బడ్డీలో మాడుతున్న బాల్యాలు, బాల్య వివాహ సంకెళ్లు, బాణాసంచా తయారీ కేంద్రాల్లో విష విస్ఫోటక పదార్థాలతో పిల్లలు నలిగిపోవడం లాంటివని డిజిటల్ యుగంలో కూడా కొనసాగుతున్నాయి. చట్టాలు ఎన్ని ఉన్న బానిసత్వ దురాచారం రెచ్చిపోతూనే ఉన్నది.

బానిసత్వ దురాచారం నేర సమానం, ఆక్షేపణీయం. అభివృద్ధి భాషణాలు ఒక వైపు, ఆకలి కేకలు మరో వైపు వినిపిస్తూనే ఉన్నాయి. బానిసత్వ దురాచారం జడలు విప్పుతూనే ఉన్నది. చట్టాలు కాగితాల్లో పదిలంగానే ఉన్నాయి. వంటింటిలో చిట్టి బానిస చేతులు బోళ్లు తోముతూనే, బట్టలు ఉతుకుతూనే ఉన్నాయి. బానిసత్వాన్ని బొంద పెట్టని ప్రగతి నిరర్థకం. బానిసత్వాన్ని పోషిస్తున్న పౌర సమాజం మానవ విలువలను మంటగలుపుతున్నాయి. బానిసత్వ దురాచారాన్ని అంతం చేసి అసలైన వీరులుగా రుజువు చేసుకుందాం.

-ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

పీఎంఎంఎల్ ద్వారా అరుదైన చారిత్రక పత్రాల సేకరణను పరిశోధకులు ఆన్‌లైన్‌లో వీక్షించే అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1:భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలోని ప్రధానమంత్రుల వారసత్వాన్ని పరిరక్షించటానికి, ప్రదర్శించటానికి అంకితమైన ప్రముఖ జాతీయ సంస్థ ప్రధానమంత్రి మ్యూజియం, లైబ్రరీ (పీఎంఎంఎల్). ఇది అపారమైన చారిత్రక రికార్డులను ప్రజలకు మరింత అందు బాటులోకి తీసుకురావటంలో కీలక ముందడుగు వేసింది. 1,300 మందికి పైగా వ్యక్తులు, సంస్థలకు చెందిన 25 మిలియన్ల కంటే ఎక్కువ డాక్యుమెంట్లు, అరుదైన సమాచారంతో ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ సేకరణలు పీఎంఎంఎల్‌లో ఉన్నాయి. ఆధునిక, సమకాలీన భారతీయ చరిత్రను అధ్యయనం చేసే పరిశోధకులు, అధ్యయన వేత్తలు వీటిని ఉపయోగిస్తారు. పీఎంఎంఎల్ చేపడుతున్న కీలకమైన కార్యక్రమం సమగ్ర డిజిటలైజేషన్ ప్రాజెక్టు ద్వారా అరుదైన పత్రాల సేకరణలో వ్యక్తిగత పత్రాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు, ప్రసంగాలు, డైరీలు, వార్తాపత్రికల కథనాలున్నాయి. ఈ పరివర్తనాత్మక ప్రయత్నం ద్వారా కీలకమైన పత్రాలను దీర్ఘకాలికంగా సంరక్షించటంతో పాటు పరిశోధకులు పరిమిత దూరం నుంచి డాక్యుమెంట్లను వినియోగించుకోవచ్చు. తరచుగా వినియోగించే వివరాలను చాలావరకు ఇప్పటికే డిజిటలైజ్ చేసి, అప్‌లోడ్ చేయటమే కాక, కొత్తగా అభివృద్ధి చేసిన వ్యవస్థ ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చారు.

దూర ప్రాంతాల వారికి ఈ పత్రాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఐటీ వేదికను రూపొందించారు. నిర్దిష్ట డాక్యుమెంట్లను చూసేందుకు నమోదు చేసుకున్న అధ్యయనవేత్తలు పీఎంఎంఎల్‌ను సందర్శించకుండానే ఆన్‌లైన్‌లో అభ్యర్థించవచ్చు. దానికి ఆమోదం లభించిన తర్వాత అభ్యర్థించిన డాక్యుమెంట్లను కేవలం వీక్షించేం దుకు మాత్రమే అందుబాటులో ఉంచుతారు.

సాంకేతికతను ఉపయోగించి పీఎంఎంఎల్ డిజిటల్ ఆర్కైవ్స్ ప్రారంభం ద్వారా, అమూల్యమైన చారిత్రక వనరులను పరిరక్షించటానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, అధ్యయ నవేత్త లు, విద్యాభిలాషులకు వాటిని సులభంగా అందు బాటులోకి తీసుకురావటానికి కీలక ముంద డుగు పడింది.

పీఎంఎంఎల్ డైరెక్టర్ శ్రీ అశ్విని లోహాని మాట్లాడుతూ, అత్యుత్తమ పరిశోధనను ప్రోత్సహించటానికి, ప్రాచీన వివరాలను సులభంగా అందుబాటులోకి తీసుకురావటం ద్వారా భారతదేశ ఆధునిక, సమకాలీన అధ్యయ నాన్ని బలోపేతం చేసేందుకు సంస్థ ఇస్తున్న ప్రాధాన్యతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుందని తెలిపారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనం తనిఖీ

కరీంనగర్, డిసెంబర్ 1: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి చెక్ పోస్ట్ వద్ద వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనాన్ని అధికారులు తనిఖీ చేశారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో ఆది శ్రీనివాస్ వాహనాన్ని అధికారులు ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూర్తిగా సహకరించారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు..

ఆపరేషన్ సింధూర్ పౌర-సైనిక కలయికకు అద్భుతమైన ఉదాహరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 1:పౌర-సైనిక సమ్మేళనానికి ఆపరేషన్ సింధూర్ ఒక అద్భుతమైన ఉదాహరణ. ఇక్కడ పరిపాలనా యంత్రాంగం సాయుధ దళాలతో సమన్వయంగా కలిసి పని చేసి, ముఖ్యమైన సమాచారాన్ని ప్రజలకు అందించింది. ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించింది" అని రక్షణమంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. యువ సివిల్ సర్వెంట్లు జాతీయ ప్రయోజనాలను కాపాడటంలో తమ కీలక పాత్రను అర్థం చేసుకోవాలని, ధైర్యవంతులైన సైనికుల్లాగే, క్లిష్ట పరిస్థితులకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ పరిపాలనా అకాడమీలో నవంబర్ 29న జరిగిన 100వ కామన్ ఫౌండేషన్ కోర్సు ముగింపు కార్యక్రమానికి రక్షణ మంత్రి హాజరై ప్రసంగించారు.

ఆపరేషన్ సింధూర్ సమయంలో సాయుధ దళాలు పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలను పూర్తి సమన్వయంతో, ఉద్రిక్తత రహితంగా ప్రతిస్పందన ద్వారా ధ్వంసం చేశాయని రక్షణమంత్రి చెప్పారు. అయితే పొరుగు దేశం దుష్ప్రవర్తన కారణంగా సరిహద్దు వెంబడి పరిస్థితులు తిరిగి సాధారణ స్థితికి రాలేదని పేర్కొన్నారు. ధైర్యవంతులైన సైనికుల శౌర్యాన్ని ప్రశంసించినట్లే.. పరిపాలనా అధికారులు కూడా కీలక సమాచారాన్ని తెలియ జేయడంలో, దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ విజయవంతంగా నిర్వహించడంలో చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. 2047 నాటికి దేశం వికసిత్ భారత్‌గా మారాలంటే పరిపాలన, జాతీయ భద్రత మధ్య సమన్వయం మరింతగా పెరగాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మంత్రాలైన 'కనీస ప్రభుత్వం, గరిష్ట పాలన', సంస్కరణ, నిర్వహణ, మార్పు'ను ప్రస్తావిస్తూ.. స్వావలంబన, వికసిత్ భారత్ లక్ష్యాలను సాకారం చేయడంలో సివిల్ సర్వెంట్లు కీలక పాత్ర పోషించాలని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. "2014 లో మా ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఆర్థిక పరంగా భారత్ 11వ స్థానంలో ఉండేది. గత 9,10 సంవత్సరాల్లో మనం నాల్గో స్థానానికి ఎదిగాం. మోర్గన్ స్టాన్లీ వంటి ప్రముఖ ఆర్థిక సంస్థలు కూడా వచ్చే రెండు మూడు ఏళ్లలో భారత్ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే అవకాశం ఉందని చెబుతున్నాయి. మీరు కేవలం పౌర సంరక్షులు కాదు, ప్రజా సేవకులు. మీరు కేవలం సేవలు అందించే వారు కాదు.. సాధికారతకు సౌలభ్యం కల్పించే వారు. మీ వ్యక్తిత్వం అవినీతి రహితంగా ఉండాలి. మీ ప్రవర్తన నీతిమంతంగా ఉండాలి. నిజాయితీ అనేది గుణం లేదా మినహాయింపు కాకుండా నిత్య జీవితంలో సాధారణ భాగంగా ఉండే సంస్కృతిని మీరు సృష్టించాలి." అని ఆయన తెలిపారు. సివిల్ సర్వెంట్లు బాధ్యత, జవాబుదారీతనంతో పనిచేయాలని ఆయన కోరారు.

యువ సివిల్ సర్వెంట్లు సాంకేతికత ఆధారిత యుగంలో వినూత్నంగా పనిచేయాలని, ప్రజల సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలని రక్షణమంత్రి మంత్రి పిలుపునిచ్చారు. సాంకేతికతను సాధికారత సాధనంగా ఉపయోగించాలని తెలిపారు. ఇందుకు ప్రధాన మంత్రి జన ధన్ యోజన, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్, ఆదాయపు పన్ను శాఖ ఫేస్‌లెస్ అసెస్‌మెంట్ పథకం వంటి కార్యక్రమాల విజయాలను ఆయన ఉదహరించారు. రక్షణ మంత్రిత్వ శాఖ చేపట్టిన 'సంపూర్ణ' ప్రాజెక్టు గురించి వివరిస్తూ.. ఇది కృత్రిమ మేధ ఆధారిత స్వయంచాలక వ్యవస్థ అని తెలిపారు. రక్షణ కొనుగోలు, చెల్లింపులను పారదర్శక పద్ధతిలో విశ్లేషిస్తుందన్నారు. సాంకేతికత కేవలం సాధనం మాత్రమే కావాలని కానీ అదే అంతిమ లక్ష్యం కాకూడదని స్పష్టం చేశారు. "ప్రజలకు చేరువ, అందుబాటు, పారదర్శకత పెంపు కోసం సాంకేతికతను ఉపయోగించాలి. సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి, సమానత్వాన్ని పెంచడానికి సాంకేతికతను వినియోగించండి'' అని అధికారులకు మార్గనిర్దేశం చేశారు.

పౌర ఉద్యోగులు, శిక్షణార్థులు మంచితనం, అర్థం చేసుకునే తత్వంతో ప్రతి పౌరున్ని కలవాలని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ సూచించారు. "అధికారులు సమాజంలోని అణగారిన, బలహీన వర్గాల ప్రజలతో సంభాషించినప్పుడు.. ఆ ప్రజల కష్టాలు కేవలం వారి ప్రయత్నాల వల్ల మాత్రమే కాకుండా, విస్తృత సామాజిక, ఆర్థిక పరిస్థితుల ద్వారా కూడా ఏర్పడతాయని వారు గుర్తించాలి. ఇదే నిజమైన నిర్వాహకుడుని ప్రజల పట్ల మానవత్వం, కరుణ గల వ్యక్తిగా మారుస్తుంది" అని కేంద్రమంత్రి తెలిపారు.

సివిల్ సర్వీసుల్లో మహిళల సంఖ్య పెరుగుతుండటాన్ని రక్షణ మంత్రి ప్రస్తావించారు. ఇటీవల జరిగిన యూపీఎస్సీ పరీక్షలో ఒక మహిళ మొదటి స్థానాన్ని సంపాదించిందని, తొలి అయిదు గురిలో ముగ్గురు అభ్య ర్థులు మహిళలేనని తెలిపారు. 2047 నాటికి చాలా మంది మహిళలు కేబినెట్ కార్యదర్శుల స్థాయికి చేరుకుని దేశ అభివృద్ధి ప్రయాణానికి నాయకత్వం వహిస్తా రనే నమ్మకం తనకు ఉందన్నారు.

ఫౌండేషన్ కోర్సును కేవలం శిక్షణ మాడ్యూల్‌గా మాత్రమే కాకుండా.. సమర్థవంతమైన, సామర్థ్యం గల, సున్నితమైన పాలన వ్యవస్థను నిర్మించేందుకు ఓ నిబద్ధతగా శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. దేశ పరిపాలనా సామర్థ్యాలను బలోపేతం చేసే సంపూర్ణ సంస్థగా ఎదిగిన ఎల్‌బీఎన్ఎన్ఏఏ సమగ్ర శిక్షణా వ్యవస్థను ఆయన ప్రశంసించారు.

మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి వారసత్వాన్ని గుర్తు చేసుకుంటూ.. ఆయన పేరును కలిగిన అకాడమీ ధైర్యం, సరళత, నిజాయితీకి చిహ్నంగా నిలుస్తోందని రక్షణ మంత్రి తెలిపారు.

1965 యు ద్ధంలో శాస్త్రి గారి నాయకత్వాన్ని, హరిత విప్లవంలో ఆయన పాత్రను ప్రస్తావించారు. ఆయన ఇచ్చిన 'జై జవాన్, జై కిసాన్' సందేశాన్ని ప్రస్తావిస్తూ.. ఆయన ఆదర్శం నుంచి అధికారులు స్ఫూర్తి పొందాలని కోరారు. యూపీఎస్సీ తన 100వ సంవత్సరాన్ని జరుపుకుంటున్న సందర్భ ంగా, యూపీఎస్సీ, ఎల్‌బీఎస్ ఎన్ఏఏ మధ్య భాగస్వామ్యం తరతరాలుగా పరిపాలనాధికారులను తీర్చిదిద్దిందని, దేశ పాలనా నిర్మాణాన్ని మరింత బలోపేతం చేస్తుందని చెప్పారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

హైదరాబాద్, డిసెంబర్ 1:కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన చింత వినీల ప్రదీప్ దంపతులు కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ, పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు వంద శాతం అమలు చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుంకేట రవి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, వేణు గోపాల్ యాదవ్, నిమ్మ రాజేంద్రప్రసాద్, సుంకేట శ్రీనివాస్, నల్ల సాయికుమార్, కౌడ శైలెందర్, సంపంగి నాగరాజు, వేములవాడ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

డివైడర్ ను ఢీకొని.. ఒకరు మృతి

హైదరాబాద్, డిసెంబర్ 1: హైదరాబాద్‌లో ఉదయం విషాదం చోటుచేసుకుంది. కాచిగూడ నుంచి అంబర్‌పేట్ వైపు వెళ్తున్న ఓ ద్విచక్రవాహనదారుడు చె నంబర్ చౌరస్తా సమీపంలో డివైడర్‌ను ఢీకొని, అక్కడి ఫ్లైఓవర్ పై నుంచి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో హెల్మెట్ వక్కకు జారిపోవడంతో బైక్ పై వెళ్తున్న వ్యక్తి తలకు తీవ్ర గాయాలై మృతిచెందారు. వెంటనే స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

న్యాయం చేయండి..

-తహసీల్దార్‌కు చెంచుల వినతి

అమరావతి, డిసెంబర్ 1: 40 ఏళ్లుగా పంటలు వేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, అటవీ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ బండి ఆత్మకూరు తహసీల్దార్ పద్మావతమ్మకి నాయిని చెరువు గూడెం గిరిజనులు వినతి పత్రం అందజేశారు. సోమవారం మండల తహసీల్దారు కార్యాల యంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గిరిజనులు తమ గోడును అధికారులకు విన్నవించుకు న్నారు.

ఈ సందర్భంగా గిరిజనులు భూమాని గుండన్న, జమాలి మాట్లాడుతూ.. 40 ఏళ్లు భూములు సాగు చేసుకుంటున్నామని, ఫారెస్ట్ అధికారులు వాటిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్రిస్తున్నారని తెలిపారు. గతంలో సర్వే చేసి మేము సాగు చేసుకుంటున్న భూములు సొసైటీ ద్వారా 15 మంది గూడెం గిరిజనులకు ఇచ్చారన్నారు. మా భూముల సమస్యలు పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి పాసు పుస్తకాలు జారీ చేయాలని తహసీల్దారును కోరారు. గిరిజనుల భూ సమస్యలు రెవెన్యూ అటవీ శాఖ ఆధ్వర్యంలో సర్వే చేసి తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు తెలిపారు.

ప్రత్యేక మార్గదర్శకాలతో కొనుగోళ్లు

-ధాన్యం రవాణాకు జీపీఎస్ వాహనం తప్పనిసరి

-కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, డిసెంబర్ 1: ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభిం చినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రతి రైతు సేవా కేంద్రాన్ని (ఆర్ఎస్‌కే) ధాన్యం కొనుగోలు కేంద్రంగా గుర్తించి, ప్రభుత్వం ద్వారా నేరుగా ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ ప్రకటన ప్రకారం రైతులు తాము పండిం చిన ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణా లకు లోబడి, ముఖ్యంగా తేమ శాతం 17 శాతానికి మించ కుండా ఆరబెట్టుకుని, తమకు దగ్గరలోని రైతు సేవా కేంద్రాలలో విక్రయించి పూర్తి మద్దతు ధర పొందవచ్చని సూచించారు.

రైతులు తమకు అనువైన తేదీన, సమయాన ధాన్యం అమ్ముకునేందుకు వీలుగా, రైతు సేవా కేంద్రంలోగానీ లేదా వాట్సాప్ ద్వారా గానీ షెడ్యూల్ చేసుకుని కూపన్ పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు. తమ ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపించాలో రైతులే సొంతంగా నిర్ణయించుకునే స్వేచ్ఛను ప్రభుత్వం కల్పించిం దన్నారు. రవాణా రైతు ఏర్పాటు చేసుకున్నప్పటికీ, మిల్లు మండ లంలో ఎంత దూరమైనా సరే, రవాణా ఖర్చు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలోకి ప్రభుత్వం జమ చేస్తుందని వివరించారు. పారద ర్శకత కోసం జీపీఎస్ ట్రాకింగ్ తప్పనిసరన్నారు. ధాన్యం రవాణా లో అవకతవకలు జరగకుండా పూర్తి పారదర్శకత కోసం కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కల్లం నుండి మిల్లుకు ధాన్యం చేరే వరకు ప్రతి వాహనాన్ని జీపీ ఎస్ పరికరం ద్వారా ప్రభుత్వం ట్రాక్ చేస్తుందని తెలిపారు. ప్రతి ఆర్ఎస్‌కే వద్ద జీపీఎస్ పరికరం అమర్చబడిన వాహనాలు అందు బాటులో ఉంచడం జరుగుతుం దని, రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రం ద్వారా జీపీఎస్ వాహనాలలోనే ధాన్యాన్ని తరలిం చాలని, జీపీఎస్ లేని వాహనంలో తరలించడం అనుమతి లేదన్నా రు. ట్రక్ చిట్ జెనరేట్ అయిన ప్పటి నుంచి ట్రిప్ ట్రాకింగ్ మొద లవుతుందని, మిల్లు వద్దకు చేరిన వెంటనే ముగుస్తుందని, ముందు గా మిల్లుకు ధాన్యం పంపడం లేదా మిల్లులో ట్రక్ చిట్ జెనరేట్ చేయడం నిషిద్ధమని కలెక్టర్ తెలిపారు.

ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన

నారాయణపురం, డిసెంబర్ 1: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైద్యాధి కారి డాక్టర్ దినేష్ బాబు మాట్లా డుతూ హెచ్ఐవీ వ్యాధి పై విద్యా ర్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాలు, హెచ్ఐవీ ఉన్న గర్భిణి నుంచి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవీతో కలుషితమైన నూదులు సిరంజీ లు, పరీక్షింపబడని రక్తం ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్ఐవీ పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, అలాగే పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు కల్పన, స్కూల్ హెచ్ఎం శ్రీనివాసులు, టీచర్ సుబ్బయ్య, ఏఎన్ఎమ్ రాజేశ్వరమ్మ, ఆశాలు రంగమ్మ, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆహ్వానం



7
డిసెంబర్ 2025
ఆదివారం
ఉ॥ 9.30 గంటలకు

వేదిక :
ఎన్.టి.ఆర్. ఆడిటోరియం,
సురవరం ప్రతాపరెడ్డి
తెలుగు విశ్వవిద్యాలయం,
నాంపల్లి, హైదరాబాద్.

అందరూ ఆహ్వానితులే !

ఉదయ సాహితి - తెలంగాణ

ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు శ్రీ దాస్యం సేనాధిపతి గారి
70వ జన్మదినోత్సవ సందర్భంగా వెలువరించిన

అక్షర గీతం (సప్తతి సంచిక)
ఆవిష్కరణ సభ

ముఖ్య అతిథి : శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు గారు
మహారాష్ట్ర పూర్వ గవర్నర్

గ్రంథావిష్కర్త : డా. కె.వి. రమణాచారి గారు, ఐ.ఏ.ఎస్. రిటైర్డ్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు

సభాధ్యక్షులు : డా. సుద్దాల అశోక్‌తేజ గారు, ప్రముఖ కవి,
జాతీయ ఉత్తమ సినీ గేయ పురస్కార గ్రహీత

సభా ప్రారంభకులు : శ్రీ అమర్‌సింగ్ తిలావత్ గారు - (దాస్యం బాల్యమిత్రులు)
ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ మంత్రిపర్యులు

ప్రార్థనా గీతం : శ్రీమతి సావిత్రి రంజోల్కర్ గారు - నవీ ముంబై
సంపాదకులు-అక్షర గీతం

అక్షర గీతం నేపథ్య వివరణ : శ్రీ శ్రీదాస్యం లక్ష్మయ్య గారు
రాష్ట్ర అధ్యక్షులు, ఉదయ సాహితి, తెలంగాణ
ప్రధాన సంపాదకులు, అక్షర గీతం

విశిష్ట అతిథులు : డా. ఏనుగు నరసింహారెడ్డి గారు
సంచాలకులు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
డా. నలిమెల భాస్కర్ గారు
బహుభాషావేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద అవార్డు గ్రహీత, కరీంనగర్.
శ్రీ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ గారు, జాయింట్ సెక్రటరీ,
మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాలు, తెలంగాణ

గౌరవ అతిథులు : డా. అష్మంగి వేణుగోపాల్ గారు
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, తొలి కాళోజీ పురస్కార గ్రహీత
డా. నామోజు బాలాచారి గారు
కార్యదర్శి, తెలంగాణ సాహిత్య అకాడమి
శ్రీ బైస దేవదాస్ గారు, సంపాదకులు, నేటి నిజం

ఆత్మీయ అతిథులు - అభినందన సందేశాలు :
ఆచార్య మసన చెన్నప్ప గారు, ప్రముఖ సాహితీవేత్త
శ్రీ మౌనశ్రీ మల్లిక్ గారు, ప్రముఖ కవి, ఉత్తమ సినీ గేయ రచయిత
శ్రీ సలికొండ కోటంరాజు గారు, శ్రీ సరస్వతీ విద్యాపీఠం, సీనియర్ కార్యకర్త
డా. దాస్యం విజయ కుమార్, ప్రముఖ వైద్యులు, (దాస్యం సోదరులు)-నిర్మల్.
శ్రీమతి అయిసంపూడి శ్రీలక్ష్మి గారు, అక్షర యాన్, వ్యవస్థాపకురాలు
శ్రీ అనుముల దయాకర్ గారు, శాతవాహన టైమ్స్ ఎడిటర్-అదిలాబాద్.
మేజర్ శ్రీ రేళ్ల సంజీవ్ గారు, అసిస్టెంట్ ప్రొఫెసర్, కరీంనగర్.
శ్రీ కొత్త అనిల్ కుమార్ గారు, సాహితీ గౌతమ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్.

పుస్తక పరిచయం : శ్రీమతి ధూళిపాళ అరుణ గారు, ప్రముఖ కవయిత్రి, రచయిత్రి

తొలి ప్రతి స్వీకర్త : శ్రీ ఆత్మాపురం వేణుమాధవ్ గారు, చాత్తాద శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

సభా సమన్వయం : డా. పోరెడ్డి రంగయ్య గారు, ప్రముఖ కవి, రచయిత,
రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉదయసాహితి, తెలంగాణ.

వందన సమర్పణ : శ్రీమతి మూర్తి శ్రీదేవి గారు, సంపాదకురాలు-అక్షరగీతం, రాష్ట్ర మహిళా కార్యదర్శి, ఉసాతె.

ఆహ్వానించువారు :
రమాదేవి కులకర్ణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉసాతె. పులిమళ్ల సునంద, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉసాతె.
డా. తులసి వెంకట రమణాచార్యులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఉసాతె. లక్ష్మి పద్మజ దుగ్గరాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఉసాతె.

పుస్తకం ఆవిష్కరణ

వికలాంగుల హక్కుల చట్టం 2016 తెలుగులో అనువాదం

అమరావతి, డిసెంబర్ 1:అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల హక్కుల చట్టం – 2016 తెలుగు అనువాద పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల హక్కులను రక్షించడం, ప్రోత్సహించడం లక్ష్యంగా వారికి అర్థమయ్యేలా దివ్యాంగుల హక్కుల చట్టం –2016 తెలుగు అనువాద పుస్తకాన్ని తయారు చేశారని, ఇది దివ్యాంగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, ఆనంద్ తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, దివ్యాంగుల సంక్షేమ శాఖ సుపరింటెండెంట్ అనీల్, విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జలంధర్ రెడ్డి, ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ప్రతాప్, అసోసియేషన్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మైలవరంలో నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్..

–రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి.

–హాజరు కానున్న జిల్లా కలెక్టర్

–మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.

అమరావతి, డిసెంబర్ 1: మైలవరం పట్టణంలోని ఎస్.వి. కళ్యాణమండపంలో రేపు (మంగళవారం) నియోజకవర్గ స్థాయి గ్రీవెన్స్ సమావేశం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. సోమవారం జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామంలో పింఛన్ల పంపిణీ అనంతరం మాట్లాడిన ఆయన, ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్‌తో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు హాజరవుతున్నారని చెప్పారు.

రెవెన్యూ సమస్యలు పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉండటంతో ప్రజలు తరచూ తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సమస్యలను ఒక్కచోట పరిష్కరించేందుకు జిల్లా ఉన్నతాధికారులను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మైలవరంలో ప్రజాదర్బార్ కొనసాగనుందని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న పట్టాదారుల దరఖాస్తులు, భూ సర్వే సమస్యలు, గ్రామ స్థాయి మరియు వ్యక్తిగత రెవెన్యూ సమస్యలును ఈ వేదికపై ఉంచి తక్షణ పరిష్కారం పొందాలని కోరారు.

ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైలవరం నియోజకవర్గ ప్రజలకు సూచించారు.

పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

–రూ. 51 వేల కోట్లతో పింఛన్ల పంపిణీ

–దేశంలో ఇది అత్యధికం

–వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం, డిసెంబర్ 1: కూటమి ప్రభుత్వం గత 18 నెలల కాలంలో పేద ప్రజల సంక్షేమం కోసం పింఛన్ల పంపిణీకి రూ. 51 వేల కోట్లు ఖర్చు చేసిందని, దేశంలో ఇది అత్యధిక మొత్తమని, ఈ ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఉద్ఘాటించారు. సంతబొమ్మాళి మండలం కొల్లిపాడు గ్రామంలో ఈ రోజు నిర్వహించిన ఎన్టీఆర్ (ఔఖీ) భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. కొల్లిపాడు గ్రామ లబ్ధిదారులకు ఆయన స్వయంగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివంగత నేత నందమూరి తారకరామారావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలోనే పింఛన్ల వ్యవస్థ బలోపేతమైందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం పింఛన్ మొత్తాన్ని రూ. 2875 పెంచగా, గత ప్రభుత్వాలు కేవలం రూ. 1125 మాత్రమే పెంచాయని విమర్శించారు. జనవరి 1 నుంచి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నూతన పింఛన్లు మంజూరు చేస్తామని, ప్రతి నెలా ఒకటో తేదీ పేద ప్రజలకు పండుగలా మారిందన్నారు.

పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముందు మంత్రి సంతబొమ్మాళి మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన సుమారు రూ. 5 కోట్ల విలువైన పలు అభివృద్ధి, రహదారి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గొదలాం వద్ద వీరభద్రపురం రహదారిని ప్రారంభించారు. అనంతరం అక్కడే ఆర్ అండ్ బీ రహదారి, కొల్లిపాడు వద్ద ఆర్ అండ్ బి రహదారి, మలగాం పంచాయతీ, చెరువు గట్టుపేట గ్రామం వద్ద కొల్లిపాడుకు వెళ్లే రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని మంత్రి తెలిపారు. సంతబొమ్మాలి మండలంలో సోమవారం ఒక్కరోజే రూ.ఐదు కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయన్నారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రూ. 4 వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ముఖ్యంగా రైతులకు భరోసా కల్పిస్తూ, వారు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి, కేవలం 4 గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్నారు. ఈ విధంగా రైతు సంక్షేమం, విద్య, సామాజిక భద్రత వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ఆయన తెలిపారు.

అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 1:చిలుకానగర్ డివిజన్‌లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అభివృద్ధి పనులలో భాగంగా ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత కలిసి డివిజన్ పరిధిలోని కాలనీలలో 1 కోటీ 29 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాలాజీ ఎన్‌క్లేవ్, నార్త్ కళ్యాణపురిలోని ఉద్యానవనాల్లో వాకింగ్ ట్రాక్, వాచ్‌మెన్ రూం, వైన్ లింక్ ఫెన్సింగ్, సీసీ కెమరాలు, మొదలగు అభివృద్ధి పనులు, బీరప్ప గడ్డ ప్రాంతంలో పలు కాలనీలలో సీసీ రోడ్లు, బస్తీ దవాఖాన సమీపంలో నూతన డ్రైనేజీ పనులు, సాయిరాంనగర్ కాలనీలో బాక్స్ డ్రైన్ మరమ్మతులు, బొడ్రాయి వెనకాల సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు.

అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. చిలుకానగర్ డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నామని, ఇప్పటి వరకు 105 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ వెన్నెలగౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలపై చర్యలు షురూ

–ఉదయం కూల్చివేతలు

కామారెడ్డి, డిసెంబర్ 1:అక్రమ కట్టడాలపై అధికారులు చర్యలు షురూ చేశారు. కామారెడ్డిలో ఎప్పటి నుంచో అక్రమ నిర్మాణాలపై సాధారణ ప్రజలు, ఆయా పార్టీల నాయకులు సైతం ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. కాగా ఈ విషయంలో కామారెడ్డి మున్సిపల్ అధికారులు ఇవాళ ఉదయమే రంగంలోకి దిగారు. ఆయా ప్రదేశాల్లో కబ్జాలకు పాల్పడి నిర్మాణాలు చేసిన రేకుల షెడ్లు, ఇతర వాటిని కూల్చివేశారు. కామారెడ్డిలో ఎప్పుడూ లేని విధంగా ఇవాళ వేకువ జామున కూల్చివేతలు చేపట్టడంతో చర్చనీయాంశంగా మారింది.

మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడాలపై చర్యలకు సిద్ధమయ్యారు. వీక్లీ మార్కెట్‌లోని సర్వే నం.6లో నిర్మించిన అక్రమ కట్టడాలను మున్సిపల్, రెవెన్యూ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేశారు. కామారెడ్డి పట్టణంలోని వీక్లీ మార్కెట్?లో సర్వే నం.6లో స్థలాన్ని కొందరు కబ్జాదారులు ఆక్రమించుకుని అక్రమ కట్టడాలను నిర్మించారు. దాంతో కొద్దికాలంగా ఈ ప్రాంతంపై సస్పెన్స్ కొనసాగుతూ వచ్చింది.

కబ్జాల విషయంలో గతంలో కొందరు నాయకులు ప్రజల తరుఫున ఆందోళన చేసిన సందర్భాలున్నాయి. ఈ విషయమై బాధితులు, అధికారులు కోర్టుకు వెళ్లగా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పువచ్చింది. కోర్టు తీర్పు అమలులో జాప్యం కావడంతో మున్సిపల్ అధికారులపై విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఎట్టకేలకు సోమవారం మున్సిపల్, రెవెన్యూ యంత్రాంగం సదరు సర్వే నెంబర్‌లో అక్రమ కట్టడాలకు నోటీసులిచ్చి పోలీసు బందోబస్తు మధ్య జేసీబీలతో కూల్చివేశారు. రానున్న రోజుల్లో ఇదే స్థాయిలో కబ్జాలను గుర్తిస్తే కామారెడ్డి పట్టణానికి ఎంతో మంచి జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఆలోచించి హామీలివ్వాలి

ప్రభుత్వానికి చురకలంటించిన జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి,డిసెంబర్ 1: సిగాచి ఫార్మా కంపెనీలో పేలుడు సంభవించి మృతిచెందిన కుటుంబ సభ్యులకు ఇస్తామన్న రూ.కోటి పరిహారం ఏమైందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నాలుగు నెలలు గడిచినా బాధిత కుటుంబీకులకు పరిహారం అందలేదని మండిపడ్డారు. సిగాచి కర్మాగారంలో జరిగిన ఘోర ప్రమాద ఘటనలో బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కు సంగారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు కలిసి వినతిపత్రం అందజేశారు.

ఆగమేఘాల మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిగాచి పేలుడు బాధితులకు రూ.కోటి పరిహారం ప్రకటించి చేతులు దులుపుకున్నారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఎద్దేవా చేశారు. సిగాచి పేలుడు ఘటనలో మృతిచెందిన కుటుంబాలకు కంపెనీ నుంచి రూ.25 లక్షలు, ప్రభుత్వం తరపున లక్ష మాత్రమే ఇచ్చారని తెలిపారు. మిగతా పరిహారం కోసం బాధిత కుటుంబ సభ్యులు కళ్ళల్లో వత్తులు వేసుకుని చూస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఘటనా స్థలానికి సీఎం రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి, సంబంధిత మంత్రులు, అధికారులు వచ్చినా.. నేటికీ సమస్య పరిష్కారం కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం ప్రకటించిన పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ.. సిగాచి పరిశ్రమ ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇస్తామన్న నష్టపరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.2 లక్షల నష్టపరిహారం కూడా ఇంతవరకు అందలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో పరిహారాలు వెంటనే విడుదల చేసేదని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తామన్న పరిహారాన్ని వెంటనే బాధితులకు ఇవ్వాలని ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావులు అన్నారు. ఈ కార్యక్రమంలో గడిల శ్రీకాంత్ గౌడ్, మోహిజ్ ఖాన్, కాసాల బుచ్చిరెడ్డి, ఆర్.వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకలో విషాదం.. బుల్లెట్ తగిలి వధువు కజిన్ బ్రదర్ మృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 1:వివాహ వేడుకలో విషాదం చోటుచేసుకుంది. వధువు కుటుంబం లో సంబురాలు చేసుకుంటున్న సమయంలో ఆమె బంధువుల్లో ఒకరు తుపాకీతో కాల్పులు జరుపగా.. వధువు కజిన్ బ్రదర్ ప్రాణాలు కోల్పోయాడు. బీహార్ రాష్ట్రం రోహ్‌తాస్ జిల్లా లోని శివసాగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని తన్వా గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది.

వివరాల్లోకి వెళ్తే.. తన్వా గ్రామంలో వివాహ వేడుకలకు బంధువులంతా హాజరయ్యారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి వధువు ఇంట్లో సంబురాలు చేసుకున్నారు. సోమవారం తెల్లవారుజామున ఒంటిగంటకు బంధువుల్లో ఒకరు తుపాకీతో కాల్పులు జరిపారు. పొరపాటున బుల్లెట్ వధువు కజిన్ బ్రదర్ నందన్ కుమార్ సింగ్‌కు తగలడంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపించారు.

స్వదేశీ అధునాతన స్టెల్త్ ఫ్రిగేట్ పరిజ్ఞానంతో 17ఏ ప్రాజెక్టు కింద నిర్మించిన నీలగిరి క్లాస్ నాలుగో నౌక 'తారాగిరి' అప్పగింత

న్యూఢిల్లీ, డిసెంబర్ 1: నీలగిరి శ్రేణి (ప్రాజెక్ట్ 17ఏ చెందిన నాలుగో నౌక, మజగాన్ డాక్ షిప్‌బిల్డింగ్ సంస్థ నిర్మించిన మూడవ నౌక తారాగిరి (యార్డ్ 12653)ని 2025 నవంబర్ 28న ముంబైలోని ఎండీఎల్ వద్ద భారత నౌకాదళానికి అప్పగించారు. ఇది యుద్ధ నౌకల రూపకల్పన, నిర్మాణంలో స్వయం సమృద్ధిని సాధించడంలో ఒక మైలురాయిని సూచిస్తుంది. ప్రాజెక్ట్ 17ఏ ఫ్రిగేట్‌లు బహుముఖ, బహుళ–మిషన్ వేదికలు. వీటిని సముద్ర రంగంలో ప్రస్తుత, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే విధంగా రూపొందించారు.

తారాగిరి నౌక అనేది ఒకప్పటి ఐఎన్ఎస్ తారాగిరికి పునర్జన్మ. పాత ఐఎన్ఎస్ తారాగిరి ఒక లియాండర్ క్లాస్ ఫ్రిగేట్. ఇది 1980 మే 16 నుంచి 2013 జూన్ 27 వరకు భారత నావికాదళంలో భాగమై దేశానికి 33 సంవత్సరాల పాటు అద్భుతమైన సేవలను అందించింది. ఈ అత్యాధునిక ఫ్రిగేట్ నావికా రూపకల్పన, గోప్యతా, ఫైర్ పవర్, ఆటోమేషన్, మనుగడ సామర్థ్యం వంటి అంశాల్లో గొప్ప పురోగతిని ప్రతిబింబిస్తుంది. యుద్ధనౌకల నిర్మాణంలో ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రతీకగా నిలుస్తుంది.

ప్రాజెక్ట్ 17ఏ ఫ్రిగేట్‌లను యుద్ధనౌక రూపకల్పన విభాగం రూపొందించింది. ముంబైలోని యుద్ధనౌక పర్యవేక్షక బృందం ఈ నిర్మాణాన్ని పర్యవేక్షించింది. పీ17ఏ ఫ్రిగేట్‌లు స్వదేశీ నౌక రూపకల్పన, గోప్యత, మనుగడ, పోరాట సామర్థ్యాల్లో ఇవి గణనీయమైన పురోగతిని ప్రతిబింబిస్తాయి. సమీకృత నిర్మాణ సిద్ధాంతాన్ని ననుసరిస్తూ ఈ నౌకను నిర్మించడం వల్ల నిర్ణీత కాలపరిమితిలోనే నిర్మాణం పూర్తి చేసి అప్పగించారు.

ప్రాజెక్ట్ 17ఏ నౌకలను పాత పీ17 (శివాలిక్) శ్రేణి నౌకలతో పోలిస్తే అత్యాధునిక ఆయుధాలు, సెన్సార్‌ల సముదాయాన్ని కలిగి ఉన్నాయి. ఈ నౌకల్లో కంబైన్డ్ డీజిల్ లేదా గ్యాస్ చలన వ్యవస్థను అమర్చారు. ఇవి డీజిల్ ఇంజిన్, గ్యాస్ టర్బైన్ కలిసి పనిచేసి ప్రతి షాఫ్ట్‌కు అనునంధానించిన కంట్రోలబుల్ పిచ్ ప్రొపెల్లర్‌ను నడుపుతాయి.

ఈ నౌకలు అత్యంత ఆధునికమైన ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫామ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను (ఐపీఎంఎస్) కూడా కలిగి ఉన్నాయి. నౌక మొత్తం నిర్వహణను సమర్థవంతంగా చేయడానికి ఇవి వీలు కల్పిస్తాయి.

పీ17ఏ నౌకలో శక్తివంతమైన ఆయుధాలు, సెన్సార్ల సముదాయాన్ని అమర్చారు. ఇందులో బ్రహ్మోస్ ఎస్ఎస్ఎం, ఎంఎఫ్ఎస్‌టీఏఆర్, ఎంఆర్ఎసాయి. సమీకృత నిర్మాణ సిద్ధాంతాన్ని ననుసరిస్తూ ఈ నౌకను ఎస్ఆర్‌జీఎం, 30 మిల్లీమీటర్లు, 12.7 మిల్లీమీటర్ల సమీప రక్షణ ఆయుధ వ్యవస్థలు ఉన్నాయి. వీటితోపాటు జలాంతర్గామి వ్యతిరేక యుద్ధం కోసం రాకెట్లు మరియు టార్పెడోలు కూడా అమర్చారు.

తారాగిరి గత 11 నెలల్లో భారత నౌకాదళానికి అప్పగించిన నాలుగో పీ17ఏ నౌక. మొదటి రెండు నౌకల నిర్మాణంలో వచ్చిన అనుభవంతో కొత్త తారాగిరి నిర్మాణాన్ని 81 నెలలకు తగ్గించగలిగారు. పాత నీలగిరి నిర్మాణానికి 93 నెలల సమయం పట్టింది. ప్రాజెక్ట్ 17ఏ కింద మిగిలిన మూడు నౌకలను 2026 ఆగస్టు నాటికి దశలవారీగా భారత నౌకాదళానికి అందించేందుకు ప్రణాళికలు రూపొందించారు. వీటిలో ఒక నౌక ఎండీఎల్‌లో, రెండు నౌకలు జీఆర్ఎన్‌లో నిర్మిస్తున్నారు.

తారాగిరి నౌకను సమయానికి అందించడమనేది, స్వదేశీ రూపకల్పన, నౌక నిర్మాణం, ఇంజినీరింగ్ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది నౌక రూపకల్పనలోనూ, నిర్మాణంలోనూ ఆత్మనిర్భరతపై భారత నౌకాదళం అలుపెరుగని కృషిని స్పష్టంగా ప్రదర్శిస్తుంది. 75% స్వదేశీకరణతో కూడిన ఈ ప్రాజెక్టులో 200కి పైగా ఎంఎస్ఎంఈలు భాగస్వామ్యం అయ్యాయి. దీని ఫలితంగా సుమారు 4,000 మందికి ప్రత్యక్షంగా, 10,000 కంటే ఎక్కువ మంది పరోక్షంగా ఉపాధి అవకాశాలు అందనున్నాయి.

వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ప్రభుత్వ సమావేశం

–కేంద్ర మంత్రులు సహా 36 పార్టీల నుంచి 50 మంది నాయకుల హాజరు

న్యూఢిల్లీ, డిసెంబర్ 1:ఈ ఏడాది (2025) పార్లమెంటు శీతాకాల సమావేశాల నిర్వహణపై చర్చించేందుకు న్యూఢిల్లీలోని పార్లమెంటు భవన ప్రాంగణంలో సభా–వైనారిటీ వ్యవహారాల శాఖల మంత్రి శ్రీ కిరణ్ రిజిజు నేడు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. రక్షణశాఖ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో కేంద్ర ఆరోగ్య–కుటుంబ సంక్షేమం, రసాయనాలు –ఎరువులు శాఖల మంత్రి శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా, రాజ్యసభా నాయకుడు, చట్టం–న్యాయ (స్వతంత్ర), సభా వ్యవహారాల శాఖల సహాయ మంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్, పార్లమెంటరీ వ్యవహారాలు, సమాచార–ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ సహా 36 పార్టీల నుండి 50 మంది నాయకులు పాల్గొన్నారు.

శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తొలి పలుకులతో అన్ని పార్టీల నాయకులకూ తొలుత స్వాగతం పలుకగా, సభా వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబరు 1 (సోమవారం) నుంచి ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. అలాగే ప్రభుత్వ వ్యవహారాల్లో అత్యవసర పరిస్థితులకు లోబడి, డిసెంబరు 19 (శుక్రవారం) సమావేశాలను ముగించే అవకాశం ఉందని వెల్లడించారు. మొత్తం మీద 19 రోజులలో 15 రోజులు సభ సమావేశమవుతుందని వివరించారు.

ఈ సమావేశాలలో చర్చించేందుకు 14 శాసన సంబంధిత, ఇతరత్రా అంశాలతో తాత్కాలిక జాబితా రూపొందించామని ఆయన తెలిపారు.

ఉభయ సభల నియమ నిబంధనలకు అనుగుణంగా ఏదైనా ఇతర కీలకాంశాలపై చర్చకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ శీతాకాల సమావేశాల్లో తాము లేవనెత్తదలచిన వివిధ అంశాలను రాజకీయ పార్టీల నాయకులు ప్రస్తావిస్తూ, ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.

చివరగా, ప్రభావశీల ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం దిశగా సమావేశానికి హాజరై, తమ అభిప్రాయాలను వెల్లడించిన నాయకులకు శ్రీ రాజ్‌నాథ్ సింగ్, శ్రీ కిరణ్ రిజిజు కృతజ్ఞతలు తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

మచిలీపట్నం, డిసెంబర్ 1: స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకపూడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హాస్పిటల్ డాక్టర్ శ్రావ్య ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ఎయిడ్స్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల పైన వివక్ష చూపించడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రిన్సిపాల్ లక్ష్మి మాట్లాడుతూ.. మా కళాశాల వాలంటీర్ల ద్వారా అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాథ్ బాబు, అధ్యాపకులు హిరణ్మయి, సాజిదా సుల్తానా, జ్యోతి, స్పందన వలంటీర్లు పాల్గొన్నారు

పీఎం శ్రీ పాఠశాలల జిల్లాస్థాయి ఖో ఖో పోటీల్లో నర్సింగ్‌భట్లకు మొదటి బహుమతి

నల్లగొండ డిసెంబర్ 01 : నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో నవంబర్ 28, 29 తేదీల్లో జరిగిన పీఎం శ్రీ పాఠశాలల జిల్లా స్థాయి ఖో ఖో బాలికల విభాగంలో నల్లగొండ మండలంలోని నర్సింగ్ భట్ల పాఠశాల జట్టు మొదటి బహుమతి సాధించినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. జిల్లాలోని 24 పీఎం శ్రీ పాఠశాలలకు చెందిన జట్లు పోటీల్లో పాల్గొన్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో గెలుపొందిన పాఠశాల జట్టు ఈ నెలలో హైదరాబాద్‌లో జరగబోయే పీఎం శ్రీ పాఠశాలల రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు గెలుపొందిన పాఠశాల జట్టులో విద్యార్థినీలకు ప్రధానోపాధ్యాయుడు డి.మారయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మల్లీశ్వరీ, ఉపాధ్యాయులు యాదయ్య, గోపాల్‌రెడ్డి, యాదగిరి, సైదులురావు, రవీంద్రచారి, వినోద్‌కుమార్, వేణుకుమార్, రామకృష్ణ, పద్మావతి, శ్రీదేవి, వాణి అభినందనలు తెలిపారు.

రాయ్‌పూర్‌లో ప్రధానమంత్రి అధ్యక్షతన 60వ అఖిల భారత పోలీసు డైరెక్టర్ జనరళ్లు.. ఇన్స్పెక్టర్ జనరళ్ల సదస్సు

న్యూఢిల్లీ, డిసెంబర్ 1: ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర రాజధాని రాయ్‌పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో నిర్వహిస్తున్న 60వ అఖిల భారత పోలీసు డైరెక్టర్ జనరళ్లు-ఇన్స్పెక్టర్ జనరళ్ల సదస్సుకు ఈ రోజు ప్రధానమంత్రి అధ్యక్షత వహించారు. 'వికసిత భారత్: భద్రత ప్రమాణాలు' ఇతివృత్తంగా సాగిన ఈ సదస్సులో చివరి (3వ) రోజున ఆయన ప్రసంగిస్తూ- పోలీసులపై ప్రజాభిప్రాయంలో... ముఖ్యంగా యువతరంలో మార్పు తేవాల్సిన అవసరాన్ని స్పష్టీకరించారు. ఈ మేరకు వృత్తి గత నైపుణ్యంతోపాటు సామాజిక సున్నితత్వం, ప్రతిస్పందనాత్మకత వంటి లక్షణాలను పెంపొందించుకోవడం అవశ్యమని పేర్కొన్నారు. అలాగే, పట్టణ పోలీసింగ్ పటిష్ఠం కావాలని, పర్యాటక పోలీసింగ్‌లో పునరుజ్జీవం అవసరమని చెప్పారు. వలస పాలన నాటి క్రిమినల్ చట్టాల స్థానంలో తెచ్చిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినియం, భారతీయ నాగరిక్ సురక్ష సంహితలపై ప్రజలలో అవగాహన పెంచేందుకు కృషి చేయాలని కోరారు.

జనావాసాలు లేని దీవుల ఏకీకృతానికి వినూత్న వ్యూహాలను అనుసరించాలని, ఇందులో భాగంగా, 'నాట్‌గ్రిడ్' కిందగల సమీకృత సమాచార నిధిని సమర్థంగా వాడుకోవాలని చెప్పారు. అంతేకాకుండా ఈ వ్యవస్థలను కృత్రిమ మేధతో అనుసంధానించి కార్యాచరణ మేధకు రూపమివ్వాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పోలీసు శాఖల అధిపతులకు, పాలన విభాగానికి ప్రధానమంత్రి శ్రీ మోదీ నిర్దేశించారు. కేసుల దర్యాప్తులో ఫోరెన్సిక్ విజ్ఞాన వినియోగంపై అధ్యయనం దిశగా విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల ను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. విచారణతో ఫోరెన్సిక్ విజ్ఞానాన్ని వివేచనాత్మకంగా మేళవిస్తే నేర న్యాయవ్యవస్థ మరింత బలోపేతం కాగలదన్నారు.

నిషేధిత సంస్థలపై క్రమం తప్పని పర్యవేక్షణ కోసం యంత్రాంగాల ఏర్పాటు, వామపక్ష తీవ్రవాద విముక్తమైన పొందిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి భరోసా, తీరప్రాంత భద్రత బలోపేతానికి వినూత్న విధానాల అనుసరణ తదితరాల ప్రాధాన్యాన్ని ఆయన పునరుద్ఘాటించారు. మాదకద్రవ్యాల బెడదను ఎదుర్కొనడంలో ప్రభుత్వాల పరంగా ఏకోన్ముఖ విధానం ఎంతయినా అవసరమన్నారు. అంతేకాకుండా చట్టాల అమలు, పునరావాసం. సామాజిక జోక్యం కూడా అవసరమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

జాతీయ భద్రత సంబంధిత విస్తృత అంశాలపై సదస్సు సమగ్రంగా చర్చించింది. ఇందులో భాగంగా విజన్-2047 దిశగా దీర్ఘకాలిక పోలీసింగ్ ప్రణాళిక, ఉగ్రవాదం, దుర్బోధల నిరోధంలో సరికొత్త విధానాలు, మహిళా భద్రత పెంపు దిశగా సాంకేతిక పరిజ్ఞాన సద్వినియోగం, విదేశాలకు పరారైన భారత నేరగాళ్లను పట్టుకొచ్చే వ్యూహాలు, సమర్థ దర్యాప్తు- విచారణ దిశగా ఫోరెన్సిక్ సామర్థ్యం పెంచుకోవడం తదితరాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ- పటిష్ఠ జేశారు. ఈ సదస్సులో కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు, హోం వ్యవహారాల సహాయ మంత్రులు, కార్యదర్శి కూడా పాల్గొన్నారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల డీజీపీలు, ఐజీపీలు, కేంద్ర సాయుధ బలగాల-పోలీసు సంస్థల అధిపతులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. అలాగే, దేశం లోని వివిధ ప్రాంతాల నుంచి 700 మందికి పైగా వివిధ ర్యాంకుల అధికారులు ఆన్‌లైన్ మాధ్యమం ద్వారా పాల్గొన్నారు.

గెలుపు కోసం కృషి చేయాలి

-సన్నాహక సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

హైదరాబాద్, డిసెంబర్ 1:గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘనవి జయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క కోరారు. తిర్యాని మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు చిత్తరి సాగర్ సీనియర్ నాయకులు జువ్వజీ అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ గ్రామస్థాయి సమస్యలు, అభివృద్ధి అవసరాలను తీర్చటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రజల్లో నమ్మకం ఏర్పర చాలన్నారు.

పార్టీ మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామాల్లో సమన్వయం పెంచుకుంటూ, పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.

అర్హులందరికీ పింఛన్లు

-ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరం, డిసెంబర్ 1: రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి తమ ప్రభుత్వం పింఛన్లు ఇస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం పాతపాడు గ్రామంలో సోమవారం ఉదయం ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందచేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు.

ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ.. గన్నవరంనియోజకవర్గ వ్యాప్తంగా డిసెంబర్ నెలకు 40,871 మందికి సామాజిక పింఛన్ల రూపంలో రూ.17.53 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కొత్తగా 50మందికి పింఛన్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెలా ఒకటో తేదీ సాయంత్రానికి దాదాపు లబ్ధిదారులందరికీ పింఛన్లు అందజేస్తున్నట్లు వివరించారు. ఒకటో తేదీ సెలవు వస్తే ఒకరోజు ముందుగానే పింఛన్లు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని విచారణ అనంతరం అర్హులందరికీ పింఛన్లు ఇస్తామని భరోసా ఇచ్చారు.

అనంతరం నున్న గ్రామంలో డాక్టర్ పోలారెడ్డి దినేష్ రెడ్డి కొత్తగా ఏర్పాటుచేసిన ఐడల్ హార్ట్ కేర్ సెంటర్‌ను సోమవారం ఉదయం ఎమ్మెల్యే (ఓఓం) యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సొంత గ్రామంలో గుండె వ్యాధుల వైద్యశాల ఏర్పాటు చేసిన దినేష్ రెడ్డిని అభినందించారు. వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ వైద్యశాలలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు అధునాతన వైద్యం అందించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం రామవరప్పాడు గ్రామంలో ఆర్కే హోటల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గూడవల్లి నర్సింహారావు, విజయవాడ రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, కొల్లా ఆనందకుమార్, బొప్పన హరికృష్ణ, స్వర్నాల బాలాజీ, టీడీపీ పాతపాడు గ్రామ అధ్యక్షులు కొండేటి వెంకటరత్నం, కలతోటి శ్రీనివాసరెడ్డి, బెజవాడ నాగేశ్వరరావు, కొండేటి శ్రీనివాసరావు, కోనేరు నాగేంద్ర కుమార్, గండికోట సీతయ్య, మేడేపల్లి రమ, నెక్కంటి శ్రీదేవి, గంపా శ్రీనివాస్, పట్టపు చంటి, షేక్ నబి, మాదు శివరాంప్రసాద్, కొరికానీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సైకిల్ ఎక్కిన వైసీపీ నాయకులు

-పసుపు కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

అమరావతి, డిసెంబర్ 1:ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సమక్షంలో దాదాపు 20 మంది వైకాపాను వీడి, టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి తెలుగుదేశం పార్టీ పసుపు కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోనికి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రగుంట దొరబాబు, యర్రగుంట రవి, యర్రగుంట రవితేజ, యర్రగుంట జేవ్స్, వరగాల యేసు, కోమర్లమూడి మణి, వినుకొండ దాసు, గురజాల ప్రియ, బెజవాడ వరలక్ష్మి, బెజవాడ వాసు, వంగూరి ఎరయ్య, యర్రగుంట సురేష్, గుడవర్తి రవి, నిమ్మకూరు దాసు, వరగాల రవేష్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తాను చాటాలని కోరారు. దీనివల్ల వెలగలేరు గ్రామంలో టీడీపీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన వారు మాట్లాడుతూ.. దార్శనికత కలిగిన సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం పురోగమిస్తుందన్నారు. సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు, అమరావతి అభివృద్ధి, పారిశ్రామికీకరణ, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న తీరు, ఎమ్మెల్యే పారదర్శక పాలనను చూసి ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు వెల్లడించారు.

సాయుధ దళాల ఫ్లాగ్ డే నిధికి కలెక్టర్ విరాళం..

కర్నూలు డిసెంబర్ 1: దేశ రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేస్తున్న సాయుధ దళాల కుటుంబాల సంక్షేమం కోసం ఫ్లాగ్ డే నిధికి విరివిగా విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పీజీఆర్ఎస్ లో జరిగిన సమావేశంలో అధికారులను సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా సైనిక్ వెల్ఫేర్ ఫండ్‌కు రూ.10,000 విరాళం ప్రకటించారు.

ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి తమ వంతుగా ఆర్థిక సహాయం చేయాలని, దేశం కోసం సైనికులు చేస్తున్న త్యాగాలకు కృతజ్ఞతగా ఫ్లాగ్ డే ఫండ్‌కు విరాళాలు అందించాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, కొండయ్య, సైనిక సంక్షేమ అధికారి రత్న రూత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నెలా 1న రంచన్‌గా పింఛన్

-ఎన్‌టీఆర్ భరోసాతో పేదల జీవితాలకు చేయూత
కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

అమరావతి, డిసెంబర్ 1: పేదలు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా 1న రంచనుగా పెన్షన్లు అందిస్తోందని, ఎన్‌టీఆర్ భరోసా పథకంతో పేదల జీవితాలకు చేయూత లభిస్తోందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. పేదలకు సేవలో.. ఎన్‌టీఆర్ భరోసా కింద సోమవారం విజయవాడ గులాబీ తోటలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా జరుగుతున్న పెన్షన్ల పంపిణీ తీరుతెన్నులను పరిశీలించారు. లబ్ధిదారులతో ముచ్చటించి.. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 2,28,968 మంది పెన్షనర్లకు రూ.98.91 కోట్ల మేర పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పథకంలోనూ పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సుపరిపాలనతో పేదల జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారావు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాత కులం సర్టిఫికెట్ కూడా చెల్లుబాటు అవుతుంది

-మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

మెదక్, డిసెంబర్ 1:మెదక్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో పోటీచేసే అభ్యర్థులు తప్పనిసరిగా నూతన బ్యాంక్ అకౌంట్ తీయాలనీ, కొత్త బ్యాంక్ అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు జరగాలని సూచించారు.

నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పాత కులం సర్టిఫికెట్ చెల్లుబాటు అవుతుందన్నారు. నామినేషన్ కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, ఏదైనా సమస్య ఉంటే హెల్ప్ డెస్క్‌లో సంప్రదించాలన్నారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే-65 అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి, డిసెంబర్ 01: జిల్లాలో నేషనల్-65 పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులకు ఆదేశించారు.

సంగారెడ్డి జిల్లా పరిధిలో జరుగుతున్న జాతీయ రహదారి-65 (నేషనల్-65) విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నేషనల్ హైవే అథారిటీ విభాగం, విద్యుత్, ట్రాఫిక్, పోలీసు, తదితర అనుబంధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్-65 పనులు జిల్లాలో కీలకమైనవని, ఏవిధమైన జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు.

ప్రాజెక్టు పనులను ముందుగానే సమగ్ర ప్రణాళికతో అమలు చేయాలని, ఆయా శాఖల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు.

హైవే పనులు కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైన్ డిపార్ట్మెంట్స్ అన్ని సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

హైవే పనులను త్వరిత గతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అధికారులు ఈ సందర్భంగా చేపట్టిన పనుల పురోగతి, పెండింగ్‌లో ఉన్న పనులు, భూసేకరణ, యుటిలిటీల మార్పిడి వంటి అంశాలను కలెక్టర్‌కు వివరించారు. ఆయా అంశాలకు సంబంధించి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకుపలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) మాధురి, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, నేషనల్ హైవే అథారిటీ ఎస్ ఈ ధర్మారెడ్డి, ఈఈ రమేష్, ఎగ్జిక్యూటివ్ కన్సల్టెంట్ శాస్త్రి, సంగారెడ్డి ఆర్ డి ఓ రాజేందర్,వక్స్ బోర్డ్, దేవాదాయ, విద్యుత్, ట్రాన్స్పోర్ట్ తదితర విభాగాల అధికారులు,సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

బడ్డీకొట్టు వితరణ

-వైఎస్ఆర్ చారిటీ ద్వారా అందజేత

విజయవాడ, డిసెంబర్ 1: విజయవాడ నగరంలో వైఎస్ఆర్ చారిటీస్ ద్వారా ఎందరో నిరుపేదలకు జీవనోపాధి కల్పించడంతోపాటు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ పేర్కొన్నారు. సోమవారం వైఎస్ఆర్ చారిటీ చైర్మన్ యలమంచిలి జయ ప్రకాష్ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గం, మొగల్ రాజుపురం చెందిన వరన రఘుబాబుకి జీవనోపాధి నిమిత్తం రూ.25,000 విలువ చేసే బడ్డీకొట్టును దేవినేని అవినాష్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ.. దేవినేని నెహ్రూ సేవా స్ఫూర్తితో జయ ప్రకాష్ వారి చారిటీ సంస్థ ద్వారా ఎన్నో వేల మందికి ఉపాధి, విద్య రంగాలలో అండగా నిలుస్తున్నారని అన్నారు.

ఆహ్వానం

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ
సౌజన్యంతో
ఎవర్‌గ్రీన్ యూత్ అసోసియేషన్
శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్
సంయుక్త ఆధ్వర్యంలో

ప్రముఖ రచయిత శ్రీ నేతాజీ రచించిన

"శ్రీహరి చందనం"
కవితా సంపుటి ఆవిష్కరణ మహోత్సవం

తేది : 04-12-2025 గురువారం ఉ॥ 10-00 గం॥లకు
వేదిక : రవీంద్ర భారతి సమావేశ మందిరం (మొదటి అంతస్తు), హైదరాబాదు.

ముఖ్య అతిథి, ఆవిష్కర్త : డా॥ కె.వి.రమణాచారి, ఐ.ఏ.ఎస్. (విశ్రాంత)
పూర్వ సలహాదారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
సభాధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు, "నేటి నిజం" పత్రికా సంపాదకులు
విశిష్ట అతిథి : డా॥ ఏసురు సరసింహారెడ్డి
సంచాలకులు, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ
గౌరవ అతిథి : డా॥ మసన చెన్నప్ప తెలుగుశాఖ, పూర్వాధ్యక్షులు, ఉస్మానియా యూనివర్శిటీ
ఆత్మీయ అతిథులు : శ్రీ బ్నిం, కవి, రచయిత, కార్టూనిస్టు, చిత్రకారుడు,
నాల్గు నంది అవార్డుల గ్రహీత, సెన్సార్ బోర్డు సభ్యులు
శ్రీ రెబ్బా రామారావు, ప్రధాన కార్యదర్శి, హెచ్.ఎం.ఎస్. యూనియన్
శ్రీ దైవజ్ఞ శర్మ, సరస్వతి ఉపాసకులు
డా॥ ఇ. యాదగిరి, ప్రముఖ కవి

అందరూ ఆహ్వానితులే

నేతాజీ
ప్రధాన కార్యదర్శి,
ఎవర్‌గ్రీన్ యూత్ అసోసియేషన్

రఘుత్రి
ప్రధాన కార్యదర్శి,
మానస ఆర్ట్ థియేటర్స్

కూరగాయల వ్యాపారుల ఆందోళన

చెన్నూర్, డిసెంబర్ 1: చెన్నూరు పట్టణ, మార్కెట్ తదితర ప్రాంతాల్లో కూరగాయల వ్యాపారాలు ఇవాళ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బైఠాయించి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ చేపడుతున్న నిర్ణయాలను ఎండగడుతూ ఆందోళన చేశారు.

ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు మాట్లాడుతూ తామంతా కొన్నేళ్ల నుంచి పట్టణంలోని కొత్త బస్టాండ్, మార్కెట్, గాంధీ చౌక్, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాంతాల్లో చిరు (కూరగాయల)వ్యాపారాలు చేసుకొని జీవనం సాగిస్తుంటే స్థానిక మున్సిపల్ కమిషనర్ పూర్తి సౌకర్యాలు లేని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో వ్యాపారాలు చేసుకోవాలని హుకుం జారీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సౌకర్యాలు లేని మార్కెట్లోకి వెళ్ళి తాము వ్యాపారాలు చేయలేమని తేల్చిచెప్పినా తమపై ఒత్తిడి తీసుకువచ్చి తమ వ్యాపారాలు సాగకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

దుర్గమ్మ సన్నిధిలో ..తెలంగాణ సీఎం సోదరుడు

విజయవాడ,డిసెంబర్ 1: విజయవాడ ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో కనక దుర్గమ్మ తల్లి సన్నిధిలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఆయన ఆలయానికి వచ్చారు. ఆలయ అధికారులు, వేద పండితులు జగదీశ్వర రెడ్డికి స్వాగతం పలికారు. వేద ఆశీర్వచనాలు పలికారు. ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ ధర్మకర్త బడేటి ధర్మారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ రాంప్రసాద్ ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వరల్డ్‌స్కిల్స్ ఏషియా పోటీ-2025లో రాణించిన భారత్... తొలిసారే 8వ స్థానం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1:ప్రపంచ నైపుణ్య ప్రదర్శన వేదికపై భారత్ గొప్ప విజయాన్ని నమోదు చేసింది. వరల్డ్‌స్కిల్స్ ఏషియా పోటీలు-2025 (డబ్ల్యూఎస్ఏసీ-2025)లో 29 దేశాల్లో తొలి ప్రయత్నంలోనే అద్భుతమైన పని తీరుతో 8వ స్థానాన్ని సంపాదించింది. ఈ రంగంలో అగ్రగామి నైపుణ్య అనుబంధ విస్తారిత వ్యవస్థల్ని కలిగి ఉన్న దేశాలతో పోలిస్తే, భారత్ తన మొదటి యత్నంలో అధిక డిమాండు, కొత్తగా ఉనికిలోకి వస్తున్న వృత్తుల్లో ప్రశంసనీయ క్రమశిక్షణనీ, నవకల్పననీ, ప్రపంచ శ్రేణి శ్రేష్ఠత్వాన్నీ చాటింది.

నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామికత్వ శాఖ నాయకత్వంలో, ఎన్ఎస్‌డీసీతోపాటు ఇతర సాంకేతిక భాగస్వామ్య సంస్థలు కూడా శిక్షణ, సన్నాహకాల బాధ్యతల్ని స్వీకరించాయి. భారతీయ జట్టులో 23 మంది పోటీదారులు 21 కేటగిరీల్లో పోటీ పడ్డారు. 21 మంది నిపుణులు వారి వెంట ఉండి మద్దతిచ్చారు.

ఈ జట్టు సాంప్రదాయిక కేటగిరీ, సాంకేతిక నైపుణ్యం అవసరమైన ఈ రెండు కేటగిరీల్లోనూ అసాధారణ పనితీరును కనబరిచింది. భారత్ ఒక రజత పతకాన్నీ, రెండు కాంస్య పతకాల్నీ, మూడు శ్రేష్ఠత్వ పతకాల్నీ గెలుచుకుంది. ఇది ప్రపంచ నైపుణ్య ప్రధాన శ్రేష్ఠత్వంలో దేశం ఎంత వేగంగా గుర్తింపును తెచ్చుకొంటున్నదీ సూచిస్తోంది.

చక్కని పనితీరును ప్రదర్శించినవారుగా మహిళా పోటీదారులు పేరు తెచ్చుకున్నారు.. పతకాల పట్టికలో గొప్ప తోడ్పాటును అందించారు. ఇది భారత నైపుణ్య ప్రధాన అనుబంధ విస్తారిత వ్యవస్థలో యువ మహిళల నాయకత్వం అంతకంతకూ పుంజుకొంటున్న తీరును తెలియజేసింది. వారు సాంప్రదాయేతర నైపుణ్యాల్లో మెరుగైన ప్రదర్శనను కనబరిచి, దేశంలోనే శ్రేష్ఠమైన పతకాన్ని సంపాదించుకున్నారు. వివిధ నైపుణ్యాలలో కూడా భారతీయ పోటీదారులు మిగతా అందరి కన్నా ఎక్కువ మార్కుల్ని తెచ్చుకున్నారు.

భారత్ సాధించిన ఈ విజయాలపై కేంద్ర నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక పారిశ్రామికత్వ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), కేంద్ర విద్య శాఖ సహాయ మంత్రి శ్రీ జయంత్ చౌదరి స్పందిస్తూ, "వరల్డ్‌స్కిల్స్ ఏషియా-2025లో భారత్ ప్రదర్శన మన యువ ప్రతిభావంతుల ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, క్రమశిక్షణలకు అద్దం పడుతోంద''న్నారు. "ఇక్కడ చేజిక్కించుకున్న ప్రతి పతకం, ప్రతి గుర్తింపూ మన పోటీదారుల కఠిన శ్రమ, వారికి శిక్షణను అందించిన వ్యక్తుల అంకితభావంతో పాటు భారత నైపుణ్య అనుబంధ విస్తారిత వ్యవస్థ రోజు రోజుకూ బలోపేతం అవుతోంది. మనం సాంకేతికత రంగంలో ముందంజ వేస్తున్న, ప్రపంచ దేశాలతో మునుపటి కంటే మరింత విస్తృత స్థాయిలో సంధానం అవుతున్న ఆర్థిక వ్యవస్థ దిశగా పయనిస్తున్న క్రమంలో, నైపుణ్యాలు ఒక్క ఉద్యోగాన్ని సంపాదించుకొనే మార్గం మాత్రమే కాదు.. దేశ పురోగతికి తోడ్పడే సాధనాలు కూడా అని ఈ పతక విజేతలు మనకు గుర్తు చేస్తున్నార"ని కూడా మంత్రి అన్నారు. భారత్ సంతోషించేటట్లు చేసినందుకు మన విజేతలతో పాటు పోటీలో పాల్గొన్న అందరినీ శ్రీ జయంత్ చౌదరి అభినందించారు.

ఈ సాఫల్యాలు భారత్‌లో అనేక ప్రతిభావంతుల సత్తాను సూచిస్తున్నాయి. పోటీలో పాలుపంచుకొనే వారిని, ఇండియా స్కిల్స్ జాతీయ పోటీ-2024ని నిర్వహించి మరీ ఎంపిక చేశారు. పరిశ్రమ ఆధ్వర్యంలో కఠిన శిక్షణను నెలల తరబడి వారికి అందించారు. ప్రధాన విద్యాసంస్థలు, సెక్టర్ స్కిల్ కౌన్సిళ్లతో పాటు ప్రపంచ స్థాయి నిపుణులు కూడా ఈ శిక్షణలో తలో చేయి వేశారు. దీంతో డబ్ల్యూఎస్ఏసీ-2025 వేదిక మీదకు వెళ్లడానికి ప్రపంచ స్థాయి సన్నాహకాలు పూర్తి అయ్యాయి.

డబ్ల్యూఎస్ఏసీ-2025లో భారత్ ప్రదర్శన రాబోయే కాలంలో అంతర్జాతీయ పోటీల్ని దృష్టిలో పెట్టుకొని ఒక బలమైన ఉదాహరణను అందించినట్లుగా ఉంది. అంతేకాక, చేయి తిరిగిన ప్రతిభావంతులకు ప్రపంచ కూడలిగా నిలవాలన్న మన దేశ ఆకాంక్షను కూడా ఈ ప్రదర్శన బలపరుస్తోంది. త్వరలో నిర్వహించనున్న ప్రపంచ నైపుణ్య కార్యక్రమాల కోసం ప్రస్తుతం సన్నాహక చర్యలు కొనసాగుతున్నాయి.. దీంతో, యువతకు శిక్షణనిచ్చే వ్యవస్థను పటిష్ఠం చేయడంతో పాటు మరింత మెరుగైన ప్రదర్శనను ఇవ్వాలన్న దేశ నిబద్ధత కూడా భారత్ తన వేగాన్ని పెంపొందించుకోవడానికి దోహదం లభిస్తోంది.

దేశంలో నిరంతరంగా పెరుగుతూ ఉన్న జాతీయ స్థాయి నైపుణ్య ప్రోత్సాహక కార్యక్రమాల ప్రభావాన్నీ, యువ వృత్తినిపుణుల్లో ఆకాశమే హద్దుగా వర్ధిల్లుతున్న ఆకాంక్షల్నీ ప్రపంచ నైపుణ్య పోటీలు ప్రతిబింబిస్తున్నాయి. శిక్షణను అందించే వారు, పరిశ్రమ భాగస్వాములు, సెక్టర్ స్కిల్ కౌన్సిళ్ల నిబద్ధతను కూడా ఈ నైపుణ్య ప్రదర్శన చాటిచెబుతోంది. పోటీలో పాల్గొన్న వారిని ప్రపంచ శ్రేణి ప్రమాణాల్ని అందుకొనేటట్టుగా సన్నద్ధుల్ని చేయడానికి వీరంతా కలిసి ఎంతో శ్రమించారు.

ఖండమంతటి నుంచీ వందల మంది యువ పోటీదారుల్ని వరల్డ్‌స్కిల్స్ ఏషియా-2025 ఒకే చోటుకు తీసుకు వచ్చింది. దీంతో నైపుణ్యాన్నీ, నవకల్పనల్నీ, రాబోయే కాలం అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని అవసరమైన సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి ఒక వేదిక అందుబాటులోకి వచ్చినట్లయింది. ఈ ప్రఖ్యాత ఖండాంతర పోటీ మూడో సంచికలో, నైపుణ్యాలకు సంబంధించిన 44 కేటగిరీల్లో 500 కన్నా ఎక్కువ మంది పోటీదారులు పాల్గొన్నారు. వారు సభ్య దేశాలూ, అతిథి దేశాలూ కలిపి సుమారు 29 దేశాలకు ప్రాతినిధ్యాన్ని వహించారు. ఇది స్థానిక విద్య, ఆర్థికవ్యవస్థ, పర్యటనలతో పాటు అంతర్జాతీయ మార్పిడులను ప్రోత్సహించేందుకు విలువైన అవకాశాల్ని కూడా పోటీదారులకు అందించింది.

తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ హైకోర్టు నోటీసులు జారీ

-పలువురు ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ కేడర్‌లోకి తీసుకోవడంపై ఆగ్రహం

హైదరాబాద్ డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్ (); తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పలువురు ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ కేడర్‌లోకి తీ సుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. శిఖా గోయెల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర వంటి ఐపీఎస్ ఆఫీసర్లను ఐఏఎస్ కేడర్‌లో ఎందుకు కొనసాగిస్తున్నారో వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26వ తేదీన విడుదల చేసిన జీవో 1342 ప్రకారం పలువురు ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించిందని వడ్ల శ్రీకాంత్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ జీవో చట్టవిరుద్ధమని దీనిపై చర్యలు తీసుకోవాలని ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇవాళ న్యాయమూర్తి సూరేపల్లి నంద ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్ విచారిస్తూ శిఖా గోయెల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర వంటి ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా ఎందుకు కల్పించారో చెప్పాలని ప్రశ్నించింది. దీనిపై డిసెంబర్ 10వ తేదీలోపు వివరణ ఇవ్వాలని చీఫ్ సెక్రటరీకి నోటీసులు జారీ చేసింది.

కాంగ్రెస్ అసమర్థ పాలనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు : మాజీ మంత్రి ఎర్రబెల్లి

వరంగల్, డిసెంబర్ 1: కాంగ్రెస్ ప్రభుత్వ అనమర్థ పాలనతో ప్రజలు అరిగోసలు పడుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కంటెస్టెంట్ క్యాండిడేట్ బర్ల వాణి, రవి కుమార్ దంపతులు పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 420 హామీలతో ప్రజలను మోసం చేసిందన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి అసమర్థ పాలనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొట్లాడి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి కేసీఆర్ అని ప్రశంసించారు. బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణకు న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

'సర్' పని ఒత్తిడి వల్ల బూత్ లెవల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు సూసైడ్

లక్నోడిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పని ఒత్తిడి వల్ల ఎన్నికల సిబ్బంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తాజాగా ఒక బూత్ లెవర్ ఆఫీసర్ (బీఎల్‌వో)గా పని చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు సూసైడ్ చేసుకున్నాడు. దీనికి ముందు తన పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలంటూ ఏడుస్తూ వీడియో సందేశంలో పేర్కొన్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భోజ్‌పూర్‌లోని బహేది గ్రామంలో దళిత వర్గానికి చెందిన 46 ఏళ్ల సర్వేష్ కుమార్ ప్రభుత్వ స్కూల్‌లో టీచర్. అక్టోబర్ 7న ఓటర్ల జాబితాల సవరణకు సంబంధించిన 'సర్' పని కోసం బూత్ లెవర్ ఆఫీసర్ (బీఎల్‌వో)గా ఆయనను నియమించారు.కాగా, ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు, ఆధారాలకు సంబంధించిన పత్రాలు సేకరించడానికి కిందిస్థాయి ఎన్నికల అధికారి (బీఎల్‌వో)గా సర్వేష్ కుమార్‌కు పని అప్పగించడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో ఇచ్చిన పనిని సకాలంలో పూర్తి చేయలేకపోయాడు. ఆ ఒత్తిడిలో ఆదివారం తెల్లవారుజామున తన ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బీఎల్‌వో విధుల కారణంగా పని ఒత్తిడిని ఎదుర్కోలేకపోతున్నానని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు.మరోవైపు ఆత్మహత్యకు ముందు సర్వేష్ కుమార్ తన కుటుంబాన్ని ఉద్దేశించి ఒక వీడియో సందేశాన్ని రికార్డ్ చేశాడు. సర్ పనిని పూర్తి చేయడంలో విఫలమయ్యానని అందులో తెలిపాడు. 'దీదీ, మమ్మీ నన్ను క్షమించు. దయచేసి నా పిల్లలను చూసుకోండి. ఈ ఎన్నికల పనిలో నేను విఫలమయ్యాను. నేను తీసుకునే ఈ నిర్ణయానికి నేను మాత్రమే బాధ్యత వహిస్తా. ఎవరి తప్పు లేదు. నేను చాలా బాధపడ్డాను. నేను 20 రోజులుగా నిద్రపోలేకపోతున్నా. నాకు సమయం ఉంటే ఈ పని పూర్తి చేసి ఉండేవాడిని. నాకు నలుగురు చిన్న కుమార్తెలు ఉన్నారు. దయచేసి నన్ను క్షమించండి. నేను మీ ప్రపంచానికి చాలా దూరం వెళుతున్నా' అంటూ కన్నీటిపర్యంతమయ్యాడు.తనకు జీవించాలని ఉన్నదని, అయితే 'సర్' పని ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నదని సర్వేష్ కుమార్ అందులో వాపోయాడు. ఈ వీడియో వెలుగులోకి రావడంతో ఆయన మరణానికి కారణమైన ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోవాలని కుటుంబం డిమాండ్ చేసింది.

నామినేషన్‌తో పాటు కుల ధ్రువీకరణ పత్రం బదులుగా గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పించవచ్చు

నల్లగొండ, డిసెంబర్ 01 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ పత్రాల సమర్పణ సమయంలో ఎవరైనా అభ్యర్థి నామినేషన్‌తో పాటు, కుల ధ్రువీకరణ పత్రం బదులుగా గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పించినా అంగీకరించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. అలాంటి వారు నామినేషన్ల పరిశీలన సమయం వరకు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించే విధంగా తెలియజేయాలన్నారు. రెండవ విడత నామినేషన్లలో భాగంగా సోమవారం ఆమె పెద్దవూర గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. నామినేషన్ కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించారు. సాయంత్రం 5 గంటల లోపు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారిని మాత్రమే నామినేషన్ వేసేందుకు అనుమతించాలని, 5 తర్వాత వచ్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లో నామినేషన్ వేసేందుకు అనుమతించవద్దని ఆదేశించారు. బ్యాంకు ఖాతాలు, ఇతర ధ్రువీకరణ పత్రాలతో పాటు, నామినేషన్ పత్రంలో అన్ని ఖాళీలు సంపూర్ణంగా పూరించేలా అవగాహన కల్పించాలన్నారు. హెల్ప్ డెస్క్ లో ఉన్న వారు, ఆర్వో వీటన్నిటిని తెలియజేసేలా ఉండాలని సూచించారు. నామినేషన్ల వివరాలను జాప్యం లేకుండా పంపించాలని, టీ పోల్ లో అప్‌లోడ్ చేయడం, జిల్లా కేంద్రానికి పంపించడంలో జాప్యం చేయవద్దు అన్నారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎంపీడీఓ ఉమాదేవి, తాసీల్దార్ శ్రీదేవి, ఎంఈఓ రాము, ఆర్ఐలు శ్రీనివాస రెడ్డి, రామకృష్ణ ఉన్నారు.

పద్మశాలి సత్తా చాటాలి..

హైదరాబాద్, డిసెంబర్ 1: గ్రామపంచాయతీ ఎన్నికల్లో పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పోటీచేసి ఎక్కువ స్థానాలను దక్కించుకొని పద్మశాలి సత్తా చాటాలని కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివశంకర్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్ భవనంలో ఇవాళ పద్మశాలి సంఘం జిల్లా నాయకులతో కలిసి కమలాపూర్ మండల నాయకులు గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పద్మశాలి అభ్యర్థులతో ముఖాముఖి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో ఒకే గ్రామం నుండి సర్పంచు పదవుల్లో కానీ, వార్డు పదవుల్లో కానీ పద్మశాలి కులానికి చెందిన అభ్యర్థులు పోటీ పడుతున్న పరిస్థితులను పరిశీలించి సమావేశంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. కమలాపూర్ మేజర్ పంచాయతీ సర్పంచ్ స్థానానికి పద్మశాలి కులం నుండి గ్రామ శాఖ అధ్యక్షులు బైరి దశరథం, ఒకటో ఎంపిటిసి సభ్యురాలు మెండు రాధిక రమేష్ లు పద్మశాలి కులం నుండి కమలాపూర్ సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు.అదేవిధంగా దేశరాజ్ పల్లె గ్రామం నుండి ఒకే ఇంటిలో ఇద్దరు అన్నదమ్ములు సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేయడంతో ప్రధానంగా ఈ రెండు అంశాలపై చర్చించడానికి జిల్లా పద్మశాలి సంఘం నాయకులు, కమలాపూర్ మండల నాయకులు నిర్ణయం తీసుకొని సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఒకే గ్రామానికి చెందిన పదవికి పోటీ పడుతున్న ఇద్దరు పద్మశాలి అభ్యర్థులతో మాట్లాడి పద్మశాలి ఐక్యతను చాటడానికి, పద్మశాలి అభ్యర్థులు ఎన్నికల్లో విజయం సాధించడానికి ఇద్దరిలో ఒకరు ఎన్నికల బరిలో నుండి తప్పుకోవాలని సూచనలు, సలహాలు చేశారు. పద్మశాలి సత్తా చాటడానికి ఎవరో ఒకరు పెద్దమనుషు చేసుకొని త్యాగం చేయాలని ఈ సందర్భం గా వారు విజ్ఞప్తి చేశారు.

తీవ్రమైన అంశాలపై చర్చ కోరితే డ్రామా ఎలా అవుతుంది. : ప్రియాంకాగాంధీ

న్యూ డిల్లీ డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్); చట్టసభల్లో డ్రామాలు ఆడవద్దని, టివ్వ్ ఇస్తానని ప్రధాని నరేంద్ర మోదీ విసిరిన వ్యంగ్యాస్త్రాలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా స్పందించారు. సమావేశాల్లో భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణ ఢిల్లీ కాలుష్యం వంటి తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ఆమె ప్రశ్నించారు.ఎన్నికల నిర్వహణలో అవకతవకలు, ఎస్ఐఆర్, కాలుష్యం వంటివి తీవ్రమైన అంశాలని, వాటిని చర్చిద్దామని ప్రియాంకా గాంధీ అన్నారు. సీరియస్ అంశాలపై చర్చ లేకపోతే పార్లమెంట్ దేనికి..? అని ఆమె ప్రశ్నించారు. ఆయా అంశాలపై మాట్లాడట మేమీ డ్రామా కాదని, ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య చర్చలకు అనుమతించకపోవ డమే డ్రామా అని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ప్రధాని మోదీ పార్లమెంట్ వేదికగా ప్రజాసమ స్యలపై చర్చించడానికి బదులు మరోసారి నాటకీయ ప్రసంగం చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు.

కాంగ్రెస్ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటుందని చెప్పారు. సోమవారం శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు.

ఇంజనీరింగ్ విద్యార్థికి వెస్సో సహాయం

హైదరాబాద్ డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హైదరాబాద్, బోరబండ కు చెందిన విద్యార్థి భరత్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. కాలేజ్ తన ఇంటికి చాలా దూంగా ఉన్న కారణంగా కాలేజ్ కు వెళ్లి రావడానికి కాలేజ్ బస్సు మినహా వేరే ప్రత్యామ్నాయం లేకపోయింది. తండ్రి శివరామ కృష్ణ రైటర్ గా పని చేస్తారు. స్థిరమైన ఆదాయం లేని కారణంగా, బస్సు ఫీజు చెల్లించడం కష్టమైన పరిస్థితిలో, ఆయన ఆర్థిక సహాయానికై వెస్సో ట్రస్ట్ ను సంప్రదించారు. స్పందించిన ఎస్సో ట్రస్టీలు గౌరవ దాతలు నందిగామ రాధ కృష్ణమాచారి దంపతుల సహకారంతో లకిడికపూల్ వాసవి కేంద్రంలో నిన్న జరిగిన ఒక సమావేశంలో విశ్రాంత హైకోర్టు జడ్జి బి. చంద్రకుమార్ చేతుల మీదుగా 15 వేల రూపాయల చెక్కును విద్యార్థి తండ్రి ధరణికోట శివరామకృష్ణకు అందజేశారు.

సింధూ నాగరికత కనుమరుగు కావడానికి కరువుకాటకాలే ప్రధాన కారణం..

మిస్టరీని చేధించిన ఐఐటీ గాంధీనగర్‌కు చెందిన పరిశోధకులు

హైదరాబాద్ డిసెంబర్ ఎంతో అద్భుతంగా విలసిల్లిన సింధూ నాగరికత కాలక్రమేణ కనుమరుగు కావడం అనేది దేశంలోని అతిపెద్ద మిస్టరీల్లో ఒకటని చెప్పవచ్చు. ఈ మిస్టరీని చేధించేందుకు వేల ఏళ్లుగా ఎన్నో పరిశోధనలు, పరిశీలనలు జరుగుతున్నాయి. కానీ మిస్టరీ మాత్రం మిస్టరీగానే మిగిలిపోయింది. అయితే తాజాగా ఐఐటీ గాంధీనగర్ కు చెందిన పరిశోధకులు ఆ మిస్టరీని చేధించామని చెబుతున్నారు.సింధూ నాగరికత కనుమరుగు కావడానికి కరువుకాటకాలే ప్రధాన కారణమని వారు పేర్కొన్నారు. వరుస కరువులతో జనం బలవంతంగా సింధూ లోయను వదిలి హరప్పా, మొహెంజోదారో, రాఖిగర్ఢి, లోథాల్ పట్టణ ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. క్రమం తప్పకుండా జరిగిన ఈ వలసలతో చివరికి సింధూ లోయ నాగరికత కనుమరుగైపోయిందని నిర్ధారించారు. ఈ మేరకు వాళ్లు ఒక పరిశోధనా పత్రాన్ని ప్రచురించారు.సింధూ లోయ నాగరికతనే సింధూ-సరస్వతి నాగరికత అని కూడా అంటారు. ఈ నాగరికత క్రీస్తుపూర్వ 5000 ఏళ్ల నుంచి 3500 ఏళ్ల మధ్య విలసిల్లింది. ప్రస్తుతం నైరుతి భారతదేశం, పాకిస్థాన్ దేశాలు ఉన్న ప్రాంతమే ఈ సింధూ నాగరికత ప్రాంతం. ఈ భూప్రపంచంలో పట్టణాలు ఉన్న తొలి నాగరికతగా ఇది గుర్తింపు పొందింది. సింధూ నాగరికత కాలం నాటి నగరాల్లో డ్రైనేజీ వ్యవస్థ, లోహకళ అబ్బురపరుస్తాయి. ఐదువేల ఏళ్ల క్రితం వారు లోహాలపై డ్యాన్సింగ్ గర్ల్ లాంటి అందమైన బొమ్మలను తీర్చిదిద్దడం ఆశ్చర్యం కలిగిస్తుంది.సింధూ నాగరికత కాలం నాటి నీటి నిర్వహణ వ్యవస్థలు, వ్యాపార వ్యవస్థలు అద్భుతం. అంతటి ఘనమైన సింధూ నాగరికత కనుమరుగు కావడం అనేది పురాతత్వ శాస్త్రవేత్తలకు, చరిత్రకారులకు ఒక ఫజిల్‌గా మిగిలిపోయింది. ఈ క్రమంలో ఐఐటీ గాంధీనగర్‌కు చెందిన విమల్ మిశ్రా నేతృత్వంలో జరిగిన పరిశోధన.. వరుస కరువుకాటకాలే సింధూ నాగరికత కనుమరుగుకు కారణమని తేల్చింది.సింధూ నాగరికత కాలంలో నాలుగు తీవ్రమైన కరువులు ఆ నాగరికతను దెబ్బతీశాయని పరిశోధకులు తెలిపారు. ఆ నాలుగింటిలో ప్రతి కరువు 85 ఏళ్లకు పైగా కొనసాగడం గమనార్హం. వాటిలో ఒక కరువు అత్యంత సుదీర్ఘకాలం కొనసాగింది. దాదాపు 164 ఏళ్లపాటు కొనసాగిన ఆ కరువు దెబ్బకు సింధూ లోయ నాగరికత 91 శాతం తుడిచిపెట్టుకుపోయింది.

పొదుపు మంచిది

-పెన్షనర్లకు డిప్యూటీ స్పీకర్ సూచన

అమరావతి, డిసెంబర్ 1:ప్రభుత్వం పెద్ద మొత్తంలో సామాజిక పెన్షన్లు అందజేస్తున్నది, భవిష్యత్తు అవసరాల కోసం ఎంతో కొంత పొదుపు చేసుకోవాలని ఏపీ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణంరాజు సూచించారు. సోమవారం ఉండి గ్రామం ఒకటవ వార్డులో డీ ఆర్ డీ ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంయుక్తంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎప్పటిలానే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను అధికారులు, సిబ్బంది సోమవారం వేకువజామునే ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నారన్నారు. పేదల సమస్యలను అర్థం చేసుకున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సామాజిక పింఛన్లను రూ.వెయ్యి నుంచి రూ.2వేలకు, ఆ తరువాత రూ.3వేల నుంచి ఒకేసారి రూ.4వేలకు పెంచి వారిని ఆదుకున్నారన్నారు.

గత ప్రభుత్వ హయాంలో పింఛన్‌ను రూ.2వేలు నుంచి రూ.3వేలకు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని అన్నారు. పేదల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉండేది కూటమి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సామాజిక పింఛన్లను రూ.50 వేలకోట్లు పైగా అందజేయడం జరిగిందని, ఈ రెండు రాష్ట్రాలు కలిపిన ఇంత భారీ మొత్తంలో పెన్షన్లు ఇవ్వడం లేదన్నారు. భారతదేశంలోనే రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తుందన్నారు.

ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పెద్ద మొత్తంలో పెన్షన్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

మీడియా ఒత్తిడి కారణంగానే తాము కలిసి బ్రేక్‌ఫాస్ట్: డీకే శివకుమార్

కర్ణాటక డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కర్ణాటక లో సీఎం మార్పు వివాదం ముదరడంతో ఇటీవల కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యం చేసుకుని సీఎం సిద్ధరామయ్య డిప్యూటీ సీఎం డికే శివకుమార్ మధ్య బ్రేక్‌ఫాస్ట్ మీట్ ఏర్పాటు చేసింది. ఆ మీటింగ్ ఎందుకు జరుపుకోవాల్సి వచ్చిందనే విషయాన్ని డీకే శివకుమార్ తాజాగా వెల్లడించారు.మీడియా ఒత్తిడి కారణంగానే తాము కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మీరు సిద్ధరామ య్యను ఎప్పుడు బ్రేక్‌ఫాస్ట్‌కు ఆహ్వానిస్తున్నారు? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. అది తమ ఇద్దరికి సంబంధించిన విషయమని చెప్పారు. కాగా అధిష్ఠానం సూచనల మేరకు సిద్ధరామయ్య మూడు రోజుల క్రితం ఉప ముఖ్యమంత్రిని బ్రేక్‌ఫాస్ట్ చర్చకు ఆహ్వానించారు.కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు విషయంలో గత కొన్ని రోజుల నుంచి విస్తృతంగా చర్చ జరుగుతోంది. సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి వర్గం కోరుతున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. కర్ణాటక కాంగ్రెస్, ప్రభుత్వంలో రెండు వర్గాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ తాజాగా స్పందించారు.సిద్ధరామయ్య, తాను సోదరుల్లా కలిసి ముందుకు సాగుతున్నామని డీకే అన్నారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో లేదా ప్రభుత్వంలో సిద్ధరామయ్య గ్రూప్ లేదా డీకే శివకుమార్ గ్రూప్ అంటూ ఏమీ లేవని స్పష్టంచేశారు. మీడియా మాత్రం కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో గ్రూప్‌లు ఉన్నట్లు ప్రచారం చేస్తోందని విమర్శించారు. మీడియా ఒత్తిడివల్లే తాము ఇటీవల బ్రేక్‌ఫాస్ట్ చర్చలు జరిపామని తెలిపారు.

ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి

-ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ, డిసెంబర్ 1: గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన పెద్దవూర, హాలియా, పులిమామిడి గ్రామాల్లో సోమవారం ప్రజలకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. ఎలాంటి విభేదాలకు పోకుండా అంతా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఎన్నికలు వచ్చిపోతుంటాయి, గ్రామంలో ఉండాల్సింది ప్రజలు, కావునా అందరూ కలిసి ఉండాలన్నారు.

గత ఎన్నికల్లో గొడవలు సృష్టించిన వారిని ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందని, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మళ్లీ గొడవలకు కారకులైతే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జిల్లాలో నగదు, మద్యం, ఉచిత పంపిణీలు లాంటి వాటిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడుతూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును నద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, హాలియా సీఐ సతీశ్ రెడ్డి, హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్, పెద్దవూర ఎస్ఐ ప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కృష్ణవేణిలో రోబోటిక్స్ చాంప్స్ త్రీడీ ప్లానిటోరియం షో

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 1:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని లోని కృష్ణవేణి పాఠశాలలో సోమవారం ప్లానెటోరియం అండ్ స్టెమ్ ఎడ్యుకేషన్ అకాడమీ హైద్రాబాద్ వారిచే రోబోటిక్ చాంప్స్ త్రీడీ ప్లానిటోరియం షో నిర్వహించారు. ఈ షో ద్వారా పిల్లలు ఎంతో పరిజ్ఞానాన్ని సాధించారు. సౌర వ్యవస్థలో గ్రహాలు, నక్షత్రములు గురించి, పగలు రాత్రి ఏ విధంగా ఏర్పడుతుంది, చంద్రుని గురించి సవివరముగా నేర్చుకున్నారు. ఇప్పటివరకు హైదరాబాద్ మాత్రమే పరిమితమైన త్రీడీ ప్లానిటోరియం షో మొదటిసారిగా వేములవాడలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూళ్లలో ఈ షో ను అత్యాధునిక సాంకేతికతలో కూడిన ఈ షో డోమ్ ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు.

ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన పెంపొందించుకోవాలి

-ఇంచార్జీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్

నెల్లికుదురు, ఆంధ్రప్రభ : ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందిం చుకోవాలని నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అన్నారు. ఇవాళ ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ లు మాట్లాడుతూ రక్త మార్పిడి, రక్షణ లేని శారీరక సంబంధాలు, ఇంజెక్షన్ సూదుల పునర్వినియోగం వంటి మార్గాల ద్వారా ఎయిడ్స్ వ్యాధి కలుగుతుందని తుందన్నారు. చేతులు కలపడం, ఒకే పాత్రలో భోజనం చేయడం, దగ్గరగా కూర్చోవడం వంటి వాటితో హెచ్ ఐ వి సంక్రమణ జరగదని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

సురక్షిత జీవనశైలి, శుభ్రమైన వైద్య పరికరాల వినియోగం, రక్తదానం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపించవదని సూచించారు. ఎయిడ్స్ బాధితులపై వివక్ష నివారణకు విద్యార్థులు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.

ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష చూపడం పెద్ద నేరమని, అవగాహన పెంచడం, బాధితులకు మద్దతుగా నిలవడం మన సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. యువతలో చైతన్యం పెరిగితే ఎయిడ్స్ రహిత సమాజం నిర్మించవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కూనా సతీష్, దేశెట్టి యాకన్న అధ్యాపకేతర బృందం ప్రదీప్, గౌరీశంకర్, లక్ష్మణ్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అఖిల్, నితిన్, నవ్య, మౌనిక, మున్నా, శ్రావణి, సౌమ్య, వైష్ణవి, కల్పన, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ కరపత్రాల ఆవిష్కరణ

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 1:(నేటినిజం ప్రతినిధి): జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను టీయూడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో సోమవారం కరపత్రాలను చందుర్తి ప్రెస్ క్లబ్ ముందు ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ సీనియర్ పాత్రికేయులు గడ్డం తిరుపతి రెడ్డి, రాచర్ల రాజు తో కలిసి ఆదివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలన,ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని,వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా ధర్నాకు రాష్ట్ర, జాతీయ, జిల్లా, మండల నాయకులు తోడ్పడాలని, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులో పొంచే ట్టి మహేష్, గోలి నరేష్, బత్తుల ఉదయ్, దేశవేని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవ, సమర్పణ, సంయమం ఆయన వ్యక్తిత్వంలో అంతర్భాగం: ప్రధాని

న్యూఢిల్లీ, డిసెంబర్ 1:రాజ్యసభకు తొలిసారి అధ్యక్షత వహించిన ఉపరాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్‌కు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు స్వాగతం పలికారు. గౌరవ రాజ్యసభ సభ్యులందరికీ ఈ రోజు గర్వకారణమని ప్రధానమంత్రి అభివర్ణించారు. చైర్మన్‌కు సాదర స్వాగతం పలుకుతూ.. "సభ తరఫున, నా తరఫున మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నా అభినందనలు, శుభకామనలు. అత్యున్నతమైన ఈ సభా మర్యాదను గౌరవ సభ్యులందరూ ఎప్పటిమాదిరే కాపాడతారని, మీతో వారంతా విజ్ఞతతో వ్యవహరిస్తారని అనుకుంటున్నాను. ఇందుకు నాదీ హామీ" అని శ్రీ మోదీ భరోసా ఇచ్చారు.

ఈ శీతాకాల సమావేశాల్లో కీలకమైన జాతీయ అంశాలపై చర్చించబోతున్న నేపథ్యంలో.. చైర్మన్ నేతృత్వం రాజ్యసభ కార్యాచరణను మరింత మెరుగుపరుస్తుందని శ్రీ మోదీ దీమా వ్యక్తం చేశారు.

రైతు కుటుంబానికి చెందిన చైర్మన్ రాధాకృష్ణన్ యావజ్జీవితాన్నీ సమాజ సేవకే అంకితం చేశారని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. "సామాజిక సేవే ఆయనకు ఎన్ను టికీ చెరగని గుర్తింపు. రాజకీ యాలు.... ఒక్క పార్శ్వం మాత్రమే. సేవా స్ఫూర్తే ఆయన జీవన కార్యాచరణ కేంద్రం" అని శ్రీ మోదీ అన్నారు. సామాజిక సేవకు విలువనిచ్చే ప్రతి ఒక్కరికీ.. ప్రజా సంక్షేమం పట్ల ఆయన చిరకాల నిబద్ధత స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు.

చైర్మన్ విస్తృత ప్రజా జీవితాన్ని ప్రస్తావిస్తూ.. కాయిర్ బోర్డును చరిత్రాత్మకంగా, అత్యుత్తమ సంస్థగా నిలపడంలో ఆయన విజయాలను ప్రధానమంత్రి కొనియాడారు. జార్ఖండ్, మహారాష్ట్ర, తెలంగాణ, పుదుచ్చేరిలలో గవర్నరుగా, లెఫ్టినెంట్ గవర్నరుగా అంకితభావంతో సేవలందించారని శ్రీ మోదీ అభినందించారు. తరచూ మారుమూల గ్రామాలకు వెళ్లి, ఆ చిన్నచిన్న జనావాసాల్లోనే రాత్రిపూట బస చేసి ప్రజల అవసరాలను తెలుసుకున్నారంటూ... జార్ఖండ్ గిరిజనులతో ఆయనకు ఉన్న ప్రగాఢ అనుబంధాన్ని ప్రధానమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. "గవర్నరుగా ఉన్న సమయంలో మీ సేవాస్ఫూర్తి ఇంకా పెరిగింది" అని ఆయన వ్యాఖ్యానించారు.

అనేక ఏళ్లపాటు ఆయనతో ఉన్న అనుబంధం ద్వారా, వ్యక్తిగతంగా తాను గమనించిన అంశాలను ప్రస్తావిస్తూ.. ప్రొటోకాల్ పరిమితులను అధిగమించి వ్యవహరిస్తూ, శ్రీ రాధాకృష్ణన్ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని ప్రధానమంత్రి అన్నారు. "అధికారిక హోదాలకు అతీతంగా వ్యవహరించడం ప్రజా జీవితంలో గొప్ప శక్తినిస్తుంది. ఆ శక్తి మీలో పుష్కలంగా ఉంది" అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. గొప్ప పేరున్న 'డాలర్ సిటీ'లో జన్మించినప్పటికీ.. అక్కడున్న బీదసాదల సంక్షేమం కోసమే ఆయన పనిచేశారని ప్రధానమంత్రి వెల్లడించారు.

చిన్నతనంలో అవినాశి ఆలయ కోనేరులో మునిగిపోయిన శ్రీ సి.పి. రాధాకృష్ణన్ దాదాపు మృత్యువు అంచుల దాకా వెళ్లివచ్చారని ప్రధానమంత్రి చెప్పారు. దేవుడి దయ వల్లే ఆయన బతికారని చైర్మన్, ఆయన కుటుంబం ఎప్పుడూ చెప్తుంటారని శ్రీ మోదీ అన్నారు. మరో ప్రాణాంతక ఘటనను ప్రస్తావిస్తూ.. శ్రీ లాల్ కృష్ణ అద్వానీ యాత్రకు కొద్దిసేపటి ముందు కోయంబత్తూరులో జరిగిన తీవ్రమైన బాంబు పేలుడును ప్రధానమంత్రి గుర్తు చేశారు. ఈ పేలుడు దాదాపు 60 నుంచి 70 మంది ప్రాణాలను బలిగొంది. చైర్మన్ తృటిలో తప్పించుకున్నారు.

"ఈ ఘటనల్లో దేవుడే తనను రక్షించాడని ఆయన చెప్తారు. సమాజ సేవకు తనను తాను పూర్తిగా పునరంకితం చేసుకోవాలన్న ఆయన సంకల్పం దీంతో మరింత దృఢతరమైంది" అని శ్రీ మోదీ అన్నారు. అలాంటి జీవితానుభవాలను ఆయన అత్యంత సానుకూలంగా మలచుకున్నారని, ఈ అంకితభావం చైర్మన్ అద్భుత వ్యక్తిత్వాన్ని ప్రతిబంబిస్తుందని ఆయన అన్నారు.

చైర్మన్ రాధాకృష్ణన్ మొదటిసారి కాశీకి వచ్చినప్పుడు గంగామాత ఆశీస్సులతో ఎంతో స్ఫూర్తిని పొంది, మాంసాహారం మానేసానని ప్రమాణం చేశారని ప్రధానమంత్రి తెలిపారు. ఆహార అలవాట్లపై నియంత్రణ కన్నా కూడా.. ఆధ్యాత్మిక సునిశితత్వాన్ని, ఆంతరంగిక ప్రేరణను ఈ నిర్ణయం ప్రతిబింబిస్తుంది. "విద్యార్థి జీవితం నుంచే మీలో నాయకత్వ లక్షణాలను స్పష్టంగా చూస్తున్నాం. ఈ రోజు మీరు ఈ స్థానంలో దేశ నాయకత్వ దిశగా మాకు మార్గనిర్దేశం చేయబోతున్నారు. ఇది మా అందరికీ గర్వకారణం" అని శ్రీ మోదీ అన్నారు.

అత్యవసర పరిస్థితి వేళ ప్రజాస్వామ్యానికి సవాళ్లు ఎదురైన సమయంలో.. పరిమిత వనరులే ఉన్నప్పటికీ శ్రీ సి.పి. రాధాకృష్ణన్ చూపిన సాహసోపేత వైఖరిని శ్రీ మోదీ గుర్తు చేసుకున్నారు. అచంచలమైన స్ఫూర్తిని, అంకిత భావాన్ని ప్రదర్శించారని ప్రశంసించారు. ''మీ ప్రజాస్వామ్య పోరాటంలో భాగంగా ప్రజలకు అనేక అవగాహన కార్యక్రమాలనూ నిర్వహించారు. మీరు ప్రజలకు స్ఫూర్తినిచ్చిన విధానం ప్రజాస్వామ్య ఔత్సాహికులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఆ స్ఫూర్తి కొనసాగుతుంది" అని శ్రీ మోదీ అన్నారు.

ఆయన సంస్థాగత నైపుణ్యాన్ని ప్రస్తావిస్తూ... శ్రీ సి.పి. రాధాకృష్ణన్ తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను మెరుగ్గా నిర్వర్తించారని, కొత్త ఆలోచనలను స్వీకరించారని, ఐక్యతను పెంపొందించారని, యువ నాయకులకు అవకాశాలను అందించారని శ్రీ మోదీ అన్నారు. "కోయంబత్తూరు ప్రజలు మిమ్మల్ని పార్లమెంటు సభ్యుడిగా ఎన్నుకున్నారు. సభలోనూ మీ నియోజకవర్గ అభివృద్ధి అవసరాలను మీరు ఎప్పటికప్పుడు ప్రస్తావిస్తూనే ఉన్నారు. ప్రభుత్వం ఎదుటా, పార్లమెంటులోనూ వారికి పెద్దపీట వేశారు" అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

పార్లమెంటు సభ్యుడిగా, రాజ్యసభ చైర్మన్‌గా, ప్రస్తుతం ఉపరాష్ట్రపతిగా శ్రీ రాధాకృష్ణన్‌కు ఉన్న అపారమైన అనుభవం.. సభకు, దేశానికి దారిదీపంగా నిలుస్తుందని ప్రధానమంత్రి దీమా వ్యక్తం చేశారు.

నవీన్ యాదవ్ ని అభిందించిన ఆదిలీల ఫౌండేషన్ తెలంగాణా చర్మెన్ వీరబొమ్మ రమేష్

హైదరాబాద్ డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జూబ్లి హిల్స్ ఎంఎల్ఏ గా విజయం సాధించిన నవీన్ యాదవ్ ని సోమవారం ఆయన నివాసానికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ శేర్లింగం పల్లి అబ్జర్వర్ ,ఆదిలీల ఫౌండేషన్ తెలంగాణా చర్మెన్ వీరబొమ్మ రమేష్ అభిందించారు. అలాగే ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ ని కూడా కలిసి అభినందనలు తెలిపారు.

రుద్రంగిలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనం తనిఖీ

- అధికారులకు సహకరించిన ప్రభుత్వ విప్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 1:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రంగి చెక్ పోస్ట్ వద్ద వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వాహనాన్ని అధికారులు తనిఖీ చేశారు.పంచాయతీ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో ఆది శ్రీనివాస్ వాహనాన్ని అధికారులు ఆపి క్షుణ్ణంగా చెక్ చేశారు. ఈ సందర్భంగా వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూర్తిగా సహకరించారు.ఎన్నికల సందర్భంగా రాష్ట్ర

ఎన్నికల సంఘం నిబంధనల చేపడుతున్నట్లు సంబంధిత ప్రకారం వాహనాల తనిఖీలు అధికారులు పేర్కొన్నారు.

హిల్ట్ పాలసీపై బిజెపి ఆందోళన ..గవర్నర్‌కు మెమోరాండం సమర్పణ

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా డిసెంబర్ 7న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా

హైదరాబాద్ డిసెంబర్ 1 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హైదరాబాద్‌లోని అత్యంత విలువైన 9,292 ఎకరాల పారిశ్రామిక భూములను కారుచౌకగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హిల్ట్ పాలసీ?జీఓ నంబెర్ . 27)ని తక్షణమే నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు , బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి నేతృత్వంలో బిజెపి నాయకుల బృందం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి మెమోరాండం సమర్పించారు. ఈ బృందంలో ఎమ్మెల్సీలు అంజిరెడ్డి గారు, పల్క కొమురయ్య , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతం రావు , వీరేందర్ గౌడ్ , వేముల అశోక్ , బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ , జీహెచ్ఎంసీ బిజెపి ఫ్లోర్ లీడర్ శంకర్ యాదవ్ , డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రాధా ధీరజ్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు. వవ సందర్భంగా రామచంద్ర రావు మాట్లడుతు ఈ పాలసీ ప్రకారం, ఓఆర్ఆర్ పరిధిలోని 22 ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ లోని 9,292 ఎకరాల భూమి మల్టీ-పర్పస్ యూజ్‌కి మార్చబడుతుంది, దాంతో ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ప్రభుత్వం తీసుకుంటున్న జీవో ప్రక్రియ, మార్కెట్ విలువకు తక్కువగా 30?50% నాఖీ రేట్లే విధించడం ద్వారా, భూములు ప్రైవేట్ రియల్టర్స్ నెట్‌వర్క్‌కు తక్కువ ధరలో వెళ్ళే అవకాశాలు ఉన్నాయి. ఇది అతిపెద్ద కుంభకోణానికి తెరదీసే ప్రక్రియనేనని బిజెపి భావిస్తోంది. హైదరాబాద్‌లోని దాదాపు 9,000 ఎకరాల విలువైన పారిశ్రామిక భూములను రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీ తీవ్ర అవినీతికి దారితీస్తుందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు విమర్శించారు. నాఖీ రేట్లలో 30% మాత్రమే చెల్లించి భూములను కన్వర్ట్ చేసుకునే విధానం వేల కోట్ల రూపాయల ప్రజాసంపదను కోల్పోయేలా చేస్తోందని మండిపడ్డారు. ఈ పాలసీ వల్ల వేలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోవడంతో పాటు, రైతులకు తీవ్ర నష్టం జరిగే తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా డిసెంబర్ 7న ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు రాంచందర్ రావు ప్రకటించారు.

బోయింగ్ విమానాలు నడపాలి..

-కేంద్ర మంత్రి ఎంపీ కేశినేని వినతి .

విజయవాడ, డిసెంబర్ 1: శబరిమల యాత్రలో పాల్గొనే అయ్యప్పస్వామి భక్తుల సౌలభ్యం కోసం ఇరుముడిని విమానాల్లో క్యాబిన్ బ్యాగేజ్ గా అనుమతి ఇచ్చినందుకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుకి ఎంపీ కేశినేని శివనాథ్, ఎంపీ జి.ఎం. హరీష్ రాష్ట్ర ప్రజలందరి తరుఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సోమవారం పార్లమెంట్ లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు కార్యాలయంలో ఆయన్ను కలిసి విజయవాడ, రాజమండ్రి విమానశ్రయంలో ప్రయాణీకులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. విజయవాడ -హైదరాబాద్ మధ్య డొమిస్టిక్ విమాన సర్వీసులు వున్నప్పటికీ, వాటి టిక్కెట్ ధరలు రూ.18 వేల నుంచి 20 వేల వరకు వుండటం, ఆ ధర చెల్లించి కొనేందుకు సిద్ధంమైనా సీట్లు అందుబాటులో వుండటం లేదనే సమస్యను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు కి ఎంపీ కేశినేని శివనాథ్ తెలియజేశారు.

ఆర్థిక భారానికి తోడు ఈ మార్గంలో సీట్లు అందుబాటులోకి లేకపోవటంతో ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతారని వివరించారు.

విజయవాడ- సింగపూర్ మధ్య అంతర్జాతీయ విమాన ప్రయాణం టిక్కెట్ ధర సుమారు రూ.7 వేలుకే లభిస్తుం దని తెలిపారు. ఎ.టి.ఆర్ విమా నాల్లో లగేజీ సామర్థ్యం తక్కువగా వుండటంతో ప్రయాణీకులు లగేజీ వేరే విమానాల ద్వారా పంపించటం జరుగుతుందన్నారు.

ఇందువల్ల ముఖ్యంగా విదేశాలకు వెళ్లే ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బంది పడటంతో పాటు, ప్రయాణీకులు సరైన సమయంలో కనెక్టివిటీ విమానాలు అందుకోలేకపోవటం, వారి కార్యక్రమాలకు ఆలస్యంగా హాజరు కావటం జరుగుతోందని తెలిపారు..కాబట్టి ప్రయాణీలకు సౌకర్యం కోసం విజయవాడ -హైదరాబాద్, రాజమండ్రి - విజయవాడ మధ్య ఎ.టి.ఆర్ విమాన సర్వీసులు కాకుండా బోయింగ్ వైడ్-బాడీ మోడల్స్ విమాన సర్వీసులు నడిపించాలని కోరారు.

విజయవాడ నుంచి విదేశాలకు వెళ్లే ప్రయాణీకులు ఎక్కువగా వుండటం వల్ల ఇంటర్నేషనల్ కనెక్టీవిటి వుండే విధంగా ముంబయి, ఢిల్లీ విమానాశ్రయాలకు (ఎరైవల్, డిపార్చర్) విమాన సర్వీసులను నడపాలని కూడా కోరారు. గన్నవరం విమానాశ్రయంలో నేషనల్ టెర్మినల్ ప్రారంభం అయ్యే లోపు నేషనల్ కనెక్టీవిటి పెరిగేందుకు విజయవాడ నుంచి వారణాసి, అహ్మదాబాద్, పుణే, కొచ్చిన్, గోవా విమాన సర్వీసులు నడిపించాలని కోరారు.

నేషనల్ కనెక్టీవిటి పెంచితే ప్రయాణీకులకు ఎంతో సౌకర్యంగా వుంటుందని వివరించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ఈ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి మూడు రోజుల్లో పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్డీయే కూటమి అధికారంలో వచ్చిన దగ్గర నుంచి తిరుపతి, విజయవాడ, రాజమండ్రి, వైజాగ్ ప్రాంతాలకు పెద్ద విమానాలు ఇవ్వటం జరిగిందన్నారు.

ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన పెంపొందించుకోవాలి

-ఇంచార్జీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్

నెల్లికుదురు, ఆంధ్రప్రభ : ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అన్నారు. ఇవాళ ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇంచార్జీ ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ లు మాట్లాడుతూ రక్త మార్పిడి, రక్షణ లేని శారీరక సంబంధాలు, ఇంజెక్షన్ సూదుల పునర్వినియోగం వంటి మార్గాల ద్వారా ఎయిడ్స్ వ్యాధి కలుగుతుందన్నారు. చేతులు కలపడం, ఒకే పాత్రలో భోజనం చేయడం, దగ్గరగా కూర్చోవడం వంటి వాటితో హెచ్ ఐ వి సంక్రమణ జరగదని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

సురక్షిత జీవనశైలి, శుభ్రమైన వైద్య పరికరాల వినియోగం, రక్తదానం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపించవదని సూచించారు. ఎయిడ్స్ బాధితులపై వివక్ష నివారణకు విద్యార్థులు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.

ఆ ప్రమాదంతో ఎల్పీజీకి సంబంధం లేదు

హైదరాబాద్, డిసెంబర్ 1:తిరుపతి జిల్లా వేలంపాడు గ్రామంలో ఇటీవల జరిగిన ప్రమాదంతో ఎల్పీజీకి ఎలాంటి సంబంధం లేదని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ చీఫ్ జనరల్ మేనేజర్ వీ వెట్రిసెల్వ కుమార్ తెలిపారు. ఆ ప్రమాదం ఎల్పీజీ ట్యాంకర్ ట్రక్ పేలుడు వల్ల జరగలేదన్నారు. అధికారుల నుంచి అందిన సమాచారం ప్రకారం.. ఆ ప్రమాదం ఒక పరిశ్రమ ప్రాంగణంలో ఒక ప్రైవేట్ ఆపరేటర్ నైట్రోజన్‌తో వెసల్/ట్యాంక్‌కు ప్రెజర్ టెస్టింగ్ నిర్వహిస్తుండగా జరిగిందన్నారు.

హైదరాబాద్‌లో ఎన్ఆర్ఐ రియాలిటీ మీట్

హైదరాబాద్, డిసెంబర్ 1: భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ డెవలపర్, హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయం కలిగి ఉన్న ఏఎస్ బీఎల్ తమ గ్లోబల్ ఔట్రీచ్ సిరీస్‌లో భాగంగా మధ్యప్రాచ్యంలో దాని ఎన్ఆర్ఐ రియాలిటీ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమం మస్కట్, దోహా, అబుదాబి, దుబాయ్‌లలో జరిగింది. ఇది గల్ఫ్ మార్కెట్‌లోకి ఏఎస్ బీఎల్ అధికారిక ప్రవేశాన్ని సూచించటంతో పాటుగా గ్లోబల్ ఇండియన్ కమ్యూనిటీలో అంతర్జాతీయ పెట్టుబడులకు పెంచే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.

ఏఎస్ బీఎల్ వ్యవస్థాపకుడు అండ్ సీఈఓ అజితేష్ కొరుపోలు ప్రత్యక్ష హాజరయ్యారు. ఆయన అన్ని నగరాల్లో ముఖాముఖి చర్చలకు నాయకత్వం వహించారు. ఈసందర్భంగా ఏఎస్ బీఎల్ వ్యవస్థాపకుడు అండ్ సీఈఓ అజితేష్ కొరుపోలు మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత స్థిరమైన రియల్ ఎస్టేట్ మార్కెట్లలో ఒకటిగా హైదరాబాద్ నిరంతర ఎదుగుదలను వెల్లడించారు.

ప్రీమియం రెసిడెన్షియల్ మైక్రో-మార్కెట్లలో ఎన్ఆర్ఐ పెట్టుబడులు స్థిరంగా పెరుగుతున్నాయని, దీనికి ఉపాధి వృద్ధి, మెరుగైన పట్టణ ప్రణాళిక, బలమైన నియంత్రణ చట్రాలు కారణమని ఆయన వెల్లడించారు. బలమైన అండ్ అత్యంత ప్రభావవంతమైన ఎన్ఆర్ఐ పెట్టుబడిదారుల సంఘాల్లో మధ్యప్రాచ్యం ఒకటన్న ఆయన తమ ఉద్దేశ్యం ప్రాజెక్టులను ప్రదర్శించడమే కాదు, ప్రపంచ భారతీయ కొనుగోలుదారులను పారదర్శకమైన, డేటా-ఆధారిత పరిజ్ఞానంతో శక్తివంతం చేయడమని చెప్పారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com